# జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

సంపుటి: 12 సంచిక: 142 సోమవారం 22-12-2025 పేజీలు: 08 వెల రూ. 3 www.epaperjournalistdiary.com


'వారణాసి' బడ్జెట్‌పై నోరు విప్పిన ప్రియాంక..
ఒక్కసారిగా హీటెక్కిన సోషల్ మీడియా!





జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

జర్నలిస్ట్ డైరీ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

81062 74466






# హైవే దారి.. డీజిల్ చోరీ!

- రోజురోజుకీ రెచ్చిపోతున్న ఆయిల్ మాఫియా
- యథేచ్ఛగా లారీలను ఆపి డీజిల్ చోరీ చేస్తున్న వైనం
- జగ్గంపేట నియోజకవర్గంలో దోపిడీకి చెక్ పెట్టేదెవరు?
- ప్రమాదాలకు కారణమవుతున్న పట్టించుకోని పోలీసులు
- మాఫియాను ఎదిరించలేని స్థితిలో సామాన్యులు

**జర్నలిస్ట్ డైరీ, జగ్గంపేట (డిసెంబర్ 21):**
తెలుగు రాష్ట్రాల్లో ఆయిల్ మాఫియా పేట్రేగిపోతోంది. రోజురోజుకీ వీరి ఆగడాలు శ్రుతిమించుతున్నాయి. నేషనల్ హైవేలపై ఈ దందా జోరుగా సాగుతోంది. లారీల నుంచి యథేచ్ఛగా చోరీ చేస్తున్న ఘటనలు లెక్కకు మించి ఉన్నాయి. నిర్భయంగా దోపిడీ చేస్తున్న ఈ మాఫియాను ఎదిరించి సామాన్యుడు మాట్లాడలేని పరిస్థితి నెలకొంది. పోలీసులు చూసీచూడనట్టు వ్యవహరిస్తుండడం వల్లే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పలువురు మండిపడుతున్నారు. జిల్లాలోని జగ్గంపేట నియోజకవర్గంలో జరుగుతున్న డీజిల్ చోరీపై జర్నలిస్ట్ డైరీ ప్రత్యేక కథనం ఇది. గండేపల్లి నుంచి ఎర్రవరం వరకు ఉన్న నేషనల్ హైవేపై ఈ ఆయిల్ మాఫియా పెద్దఎత్తున దోపిడీకి పాల్పడుతోంది. హైవే పక్కన లారీలను నిలిపి, అక్రమంగా డీజిల్ చోరీ చేసి విక్రయిస్తున్న ఘటనలు అంతకంతకూ పెరుగుతూనే ఉన్నాయి.
మల్లేపల్లి, తాళ్లూరు, రామవరం, సోమవారం గ్రామాల పరిధిలో నేషనల్ హైవే పక్కన అక్రమ డీజిల్ వ్యాపారం బహిరంగంగానే కొనసాగుతున్నట్టు స్థానికులు జర్నలిస్ట్ డైరీ దృష్టికి తీసుకొచ్చారు. లారీల నుంచి డీజిల్ చోరీ చేసి దానిని నిల్వ చేసి, తక్కువ ధరకు విక్రయిస్తున్నారని చెబుతున్నారు.

మిగతా 2వ పేజీలో..

# త్వరలో సమర శంఖం పూరిస్తా

పార్టీ సమావేశంలో కేసీఆర్
పది నెలల తరువాత తెలంగాణ భవన్ కు గులాబీ నేత
గుర్తుల పై పోటీ చేస్తే మా సత్తా తెలిసేది



**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**
తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దాదాపు పది నెలల సుదీర్ఘ విరామం తర్వాత పార్టీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశంలో కేసీఆర్ మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో సాగుతున్న కాంగ్రెస్

మిగతా 2వ పేజీలో..



02

## మీరు చేసిన పాపాలే మాకు శాపాలు

- పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



02

## రైలు చార్జీలు మళ్లీ పెరిగాయి



## జీ రామ్ జీ బిల్లు కు రాష్ట్రపతి ఆమోదం

02

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు..

## రంగంలోకి సీపీ సజ్జనార్..

కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ కీలక సమావేశం
ఇటీవల ఏర్పాటైన సిట్ అధికారులతో సీపీ సజ్జనార్ భేటీ
ఫోన్ ట్యాపింగ్ కేసులో పూర్తి స్థాయి ఛార్జ్‌షీట్‌కు ఆదేశం
ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని విచారించాలని నిర్ణయం.

02





## నన్ను తిట్టడమే మీ పనా...

- రేవంత్ కు కేసీఆర్ సూటి ప్రశ్న

02



## మేడారం జాతరకు రండి.. మేడం

- రాష్ట్రపతి కి మంత్రుల ఆహ్వానం

02



## ఇరిగేషన్ ను నాశనం చేసిందే కేసీఆర్

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**
కేసీఆర్‌కి ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఇరిగేషన్‌ను నాశనం చేసింది కేసీఆరేనని ఆరోపించారు. ఆదివారం తెలంగాణ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. ఇరిగేషన్‌పై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు 90శాతం అబద్ధమని అన్నారు. కాళేశ్వరం తెలంగాణకు గుండెకాయ అన్నారని.. అది కూలిపోయిందని చెప్పుకొచ్చారు..38,500 కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును రూ.లక్ష కోట్లకు ఎందుకు పెంచారని ప్రశ్నల వర్షం కురిపించారు. కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు అంచనా పెంచారని ఆరోపించారు. రూ.18 వేల కోట్లతో సీతారామ ప్రాజెక్టు నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నా కేసీఆర్ దేవాదుల ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. రూ.లక్షల కోట్ల అప్పు తెచ్చి కూడా ప్రాజెక్టు పూర్తి చేయలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బిగ్‌బాస్-9 విన్నర్ గా కళ్యాణ్..




02



# మీరు చేసిన పాపాలే మాకు శాపాలు

- **పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**
కేసీఆర్, హరీష్ రావు చేసిన తప్పిదాల వల్లే తెలంగాణ రాష్ట్రంలో నదీజలాల సమస్యలు ఉత్పన్నమైనాయని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ విమర్శించారు. వృథా ప్రాజెక్టుల కోసం కేసీఆర్ అనవసరపు ఖర్చు చేశారని ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందించారు. కేసీఆర్ ప్రజా జీవితంలో ఉంటే సంతోషమేనన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని తాము కోరుకుంటున్నామని పేర్కొన్నారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఆయన కుమార్తె కల్వకుంట్ల కవిత గురించి కేసీఆర్ ఏం వివరణ ఇస్తారో చూద్దామని తెలిపారు. అలాగే రాష్ట్రంలో గతంలో చేసిన అప్పులపై కేసీఆర్ ఏం సంజాయిషీ ఇస్తారో వేచి చూద్దామని చెప్పారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఉండాలని కాంగ్రెస్ కోరుకుంటుందని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో తాము 70 శాతం గెలిచామని పేర్కొన్నారు. ఇక బీఆర్ఎస్ ఎక్కడుంది? అంటూ ఆయన ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర మంత్రి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరిపై నిప్పులు చెరిగారు. కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి తెలంగాణకి తెచ్చింది ఏమైనా ఉందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కేంద్రంలో మీ 12 ఏళ్ల పాలనపై.. తెలంగాణలో తమ రెండేళ్ల పాలనపై చర్చకు సిద్ధమా? అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు. రాష్ట్ర అభివృద్ధికి కిషన్ రెడ్డి మోకాలు అడ్డు పెడుతున్నారంటూ మండిపడ్డారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డుకున్నారని విమర్శించారు. సోనియా గాంధీ ఇచ్చిన హామీల్లో మెజార్టీ అంశాలను ఇప్పటికే తాము నెరవేర్చామని ఆయన స్పష్టం చేశారు.



# నన్ను తిట్టడమే మీ పనా...

- **రేవంత్ కు కేసీఆర్ సూటి ప్రశ్న**

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**
తనను తిట్టడం.. అవమానించడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు విమర్శించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేతలకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తనను తిట్టడం.. అవమానించడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని ఎద్దేవా చేశారు.తాను చనిపోవాలని శాపాలు పెట్టడమే సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ విధానమా అని ప్రశ్నల వర్షం కురిపించారు. పంచాయతీ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించామని చెప్పుకొచ్చారు. పార్టీ గుర్తుతో జరిగే ఎన్నికలైతే మన సత్తా తెలిసేదని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నుంచి వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందని తెలిపారు. గర్వంతో ఎగిరే కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ప్రజలే బుద్ధి చెబుతారని కేసీఆర్ హెచ్చరించారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అహంకార వైఖరి ప్రదర్శించలేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి ఒక్క కొత్త పాలసీ కూడా తీసుకురాలేదని విమర్శించారు. ఉన్న పథకాలను కూడా ఆపేశారని ధ్వజమెత్తారు. తాము తీసుకువచ్చిన పాలసీ రియల్ ఎస్టేట్ కోసమేనని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆస్తుల విలువ పూర్తిగా తగ్గిందని అన్నారు. ఒకప్పుడు యురియా ఇంటికి, చేను దగ్గరకు వచ్చేదని వివరించారు. ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్‌లో యూరియా కోసం కుటుంబమంతా లైన్‌లో ఉండే పరిస్థితి వచ్చిందని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.



# మేడారం జాతరకు రండి..మేడం

- **రాష్ట్రపతి కి మంత్రుల ఆహ్వానం**

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**
తెలంగాణ రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆమె కు మేడారం మహా జాతర ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానం పలికారు. రాష్ట్రపతికి సమ్మక్క తల్లి చీరను, కంకణం, కండువ బంగారాన్ని మంత్రులు అందజేశారు. మేడారం ఘనత ను, జాతర విశిష్టతను, సమ్మక్క సారాలమ్మ తల్లుల పోరాటాన్ని, త్యాగాన్ని, అభివృద్ధి పనులను మంత్రి సీతక్క రాష్ట్రపతికి వివరించారు. మేడారం జాతర విశేషాలను రాష్ట్రపతి ఆసక్తిగా విన్నారు. ఈ మహా జాతరకు వచ్చేందుకు కచ్చితంగా ప్రయత్నిస్తానని ఆమె తెలిపారు. మేడారం జాతర ఆహ్వాన పత్రికను అందజేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రులకు రాష్ట్రపతి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రులకు ఆప్యాయంగా నూతన వస్త్రాలను ఆమె బహుకరించారు. అలానే మేడారం మహాజాతర2026 పోస్టర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31వరకు మేడారం జాతర నిర్వహించనున్నారు. దీనికోసం ఇప్పటికే ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ సారి భారీగా భక్తులు మేడారం మహా జాతరకు వస్తారని అధికారులు భావిస్తున్నారు.

# త్వరలో సమర శంఖం పూరిస్తా

మొదటిపేజీ తరువాయి
పాలన కేవలం తనను దూషించడం, అవమానించడమే పరమావధిగా పెట్టుకుందని మండిపడ్డారు. ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలేసి, తనపై వ్యక్తిగత విమర్శలు చేయడానికే విలువైన సమయాన్ని వెచ్చిస్తోందని ఆయన ఆక్షేపించారు.
గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఫలితాలపై కేసీఆర్ స్పందించారు. కాంగ్రెస్ వ్యతిరేకత కనిపించిందని, బీఆర్ఎస్ మెరుగైన ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. 'పార్టీ గుర్తులతో జరిగే ఎన్నికలైతే బీఆర్ఎస్ విజయం సాధించేదన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు. మేం ఎప్పుడూ అహంకార వైఖరి ప్రదర్శించలేదు. రెండేళ్ల పాలనలో నేను చనిపోయాలని శాపాలు పెట్టడం తప్ప, కాంగ్రెస్ చేసిందేమీ లేదు' అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై స్పందిస్తూ, ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు మెరుగైన ఫలితాలు సాధించారని కేసీఆర్ గుర్తుచేశారు. ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోందని, రాబోయే రోజుల్లో పార్టీ గుర్తుపై జరిగే ఎన్నికల్లో తాము మరింత ఘనవిజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా తెలంగాణ సాగునీటి హక్కుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఆయన తప్పుబట్టారు. కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన వాటా విషయంలో ప్రభుత్వం ఢిల్లీ వద్ద మోకరిల్లిందని, పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం వంటి కీలక ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెడుతోందని ఆరోపించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు సంవత్సరాల్లో ఒక కొత్త పాలసీ తేలేదని, తీసుకువచ్చిన పాలసీ అంతా భూమి రియల్ ఎస్టేట్ కు సంబంధించిందే అయినా రాష్ట్రంలో ప్రజల ఆస్తుల విలువ పూర్తిగా తగ్గిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తది పథకం ఒకటి ప్రకటించకపోగా ఉన్న వాటిని ఆపేసింది.ఒకప్పుడు యూరియా ఇంటికి, చేను వద్దకు డైరెక్టుగా వచ్చేది కానీ ఈరోజు ఒక్క యూరియా బస్తా కోసం కుటుంబం అంతా లైన్లలో నిలబడే పరిస్థితి ఉందన్నారు కేసీఆర్. నీటి



హక్కుల పరిరక్షణ కోసం బిఆర్ఎస్ పార్టీ మరోసారి జల ఉద్యమానికి సిద్ధమవుతోందని కేసీఆర్ స్పష్టం చేశారు. ఇందుకోసం ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల్లో త్వరలోనే భారీ బహిరంగ సభలు లేదా సమర శంఖం పూరించేలా కార్యాచరణ ఉంటుందని నేతలకు సూచించారు. అదేవిధంగా పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు గ్రామ కమిటీల నుంచి రాష్ట్ర స్థాయి వరకు నియామకాలు చేపట్టాలని, సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. రాబోయే మున్సిపల్, ప్రాదేశిక ఎన్నికలకు పార్టీ శ్రేణులన్నీ సమరోత్సాహంతో సిద్ధంగా ఉండాలని కేసీఆర్ పిలుపునిచ్చారు.



# రైలు చార్జీలు మళ్లీ పెరిగాయి

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**
ప్రయాణికుల పై రైల్వే శాఖ మరో సారి చార్జీల భారం మోపింది. రైల్వే శాఖ తాజాగా తీసుకున్న నిర్ణయంతో రైలు ప్రయాణీకులపై ఆర్థిక భారం పడనుంది. టికెట్ ధరలు పెంచుతూ రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 26వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది.జనరల్ క్లాస్ టికెట్ ధరల్లో 215 కిలోమీటర్ల వరకు ఎలాంటి మార్పు ఉండదు. 215 కిలోమీటర్లకు మించి ఉంటే ప్రతీ కిలోమీటర్‌పై ఒక పైసా ధర పెరుగుతుంది. నాన్ ఏసీ కోచులకు ప్రతీ కిలోమీటర్‌కు 2 పైసాలు పెరిగింది. ఏసీ కోచుల్లో ప్రయాణంపై కూడా కిలోమీటర్‌కు రెండు పైసాలు పెరిగింది. ఒక వేళ మీరు 500 కిలోమీటర్లు ప్రయాణిస్తే ఇప్పుడున్న టికెట్ రేటుపై 10 రూపాయలు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. రైల్వే శాఖ తీసుకున్న ఈ కొత్త నిర్ణయంతో ప్రతీ ఏటా అదనంగా 600 కోట్ల రూపాయల ఆదాయం రానుంది. అయితే, రైల్వే శాఖ మ్యాన్ పవర్ కోసం ప్రతీ ఏటా పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు చేస్తోంది.కాగా, రైల్వే శాఖ గత జులై నెలలో టికెట్ ధరలు పెంచింది. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లకు సంబంధించి ఏసీ కోచ్‌లలో ప్రయాణానికి కిలో మీటర్‌కు ఒక పైసా చొప్పున పెంచింది. రైల్వే శాఖ తాజాగా తీసుకున్న నిర్ణయంతో ప్రయాణీలపై అదనపు భారం పడనుంది.

# జీ రామ్ జీ బిల్లు కు రాష్ట్రపతి ఆమోదం

**జర్నలిస్ట్ డైరీ, డిల్లీ:**
మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) స్థానంలో కేంద్రం తీసుకు వచ్చిన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్)' (వీబీ జీ రామ్ జీ) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆదివారంనాడు ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. గతంలో 100 రోజులు పని దినాలు కల్పించిన ఎంజీఎన్ఆర్ఈజీఏ స్థానంలో 125 రోజుల పాటు గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన వారికి పనిదినాలు కల్పించే లక్ష్యంతో కేంద్రం 'వీబిజీ రామ్ జీ' బిల్లును తెచ్చింది.ఇటీవల ముగిసిన పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 'వీబి జీ రామ్ జీ' బిల్లును పార్లమెంటు ముందుకు కేంద్రం తీసుకువచ్చింది. సమవేశాల చివరిరోజు లోక్‌సభలో 8 గంటల చర్చ అనంతరం బిల్లుకు ఆమోదం లభించింది. వెంటనే రాజ్యసభకు పంపి 4 గంటల



చర్చ అనంతరం మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపారు. చర్చకు తగిన సమయం ఇవ్వలేదంటూ విపక్షాలు రాజ్యసభలో వాకౌట్ చేశాయి. ఉభయసభలు ఆమోదించిన ఈ బిల్లును రాష్ట్రపతి ఆదివారం నాడు ఆమోదించడంతో బిల్లు చట్టంగా మారింది.

# బిగ్‌బాస్-9 విన్నర్ గా కళ్యాణ్..

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**



బిగ్ బాస్ సీజన్ 9 ఫినాలే ఆదివారం ముగిసింది. తెలుగు బిస్ బాస్ చరిత్రలో ఏ సీజన్‌లో లేని విధంగా ఈ సీజన్‌లో కామనర్స్ హౌస్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎన్నో పరీక్షలకు తట్టుకొని చివరి వరకు నిలిచిన టాప్ 5 ఆటగాళ్లుగా తనూజ, కళ్యాణ్ పడాల, డిమాన్ పవన్, ఇమ్మాన్యుయేల్, సంజన గల్రానీ ఉన్నారు. అయితే మొదటి నుంచి ఊహించినట్లుగానే బిగ్‌బాస్ టైటిల్ రేసులో ఇద్దరి మధ్యనే టైటిల్ ఫైట్ నెలకొంది. ఇంతకీ ఆ ఇద్దరు ఎవరు, ఈ సీజన్ బిగ్‌బాస్ టైటిల్ విన్నర్ ఎవరు అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.
బిగ్‌బాస్ టాప్ 5లో నుంచి ఫస్ట్ సంజన గల్రానీ ఎలిమినేట్ అయ్యారు. ఆమె తర్వాత ఇమ్మాన్యుయేల్ హౌజ్ నుంచి బయటికి వచ్చాడు. ఇమ్మాన్యుయేల్ తర్వాత బిగ్ బాస్ హౌస్ నుంచి డిమాన్ పవన్ ఎలిమినేట్ బయటికి వచ్చాడు. ముందు నుంచి అనుకున్నట్లుగానే టైటిల్ కోసం తనూజ - కళ్యాణ్ పడాల మధ్య భీభత్సమైన వార్ జరిగింది. నిజానికి బిగ్ బాస్ హౌస్‌లోకి ఒక కామనర్‌గా కళ్యాణ్ ఎంట్రీ ఇచ్చాడు. అలాగే బిగ్ బాస్ హౌస్‌లో వన్ ఆఫ్ ది టఫ్ ఫైటర్స్‌లో ఒకరిగా తనూజ ఉంది. వీళ్లిద్దరి మధ్య టైటిల్ కోసం జరిగిన సమరం వేరే లెవల్. చివరికి బిగ్ బాస్ సీజన్ 9 టైటిల్ ఫర్ ది ఫస్ట్ టైం, ఒక కామనర్ విన్నర్‌గా నిలిచి చరిత్ర సృష్టించాడు. నిజానికి బిగ్ బాస్ సీజన్ ఇప్పటి వరకు 8 సీజన్లు పూర్తి చేసుకున్నా, హౌజ్‌లోకి కామనర్స్ ఫస్ట్ టైం సీజన్ 9 లోనే ఎంట్రీ ఇచ్చారు. అయితే కామనర్స్‌గా హౌజ్‌లోకి ఎంట్రీ వారిలో అందరూ ఎలిమినేట్ కాగా టాప్ 5 వరకు కేవలం కళ్యాణ్ పడాల, డిమాన్ పవన్‌లు మాత్రమే చేరుకోగలిగారు. వారిలో కూడా ఒక కామనర్‌గా కళ్యాణ్ పడాల బిగ్ బాస్ టైటిల్‌ను గెలుచుకొని బిగ్ బాస్ హిస్టరీలో నయా చరిత్ర సృష్టించాడు. బిగ్ బాస్ సీజన్ రన్నరప్‌గా హౌస్‌లో వన్ ఆఫ్ ది టఫ్ ఫైటర్స్‌లో ఒకరిగా ఉన్న తనూజ నిలిచింది.



# హైవే దారి.. డీజిల్ చోరీ!


మొదటిపేజీ తరువాయి
ఈ అక్రమ వ్యాపారం వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతుందని స్థానికులు అంటున్నారు. అంతేగాక హైవేపై ప్రయాణించే వాహనదారులకు కూడా ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని వాపోతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆయిల్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.
ఈ చోరీల వెనక లారీల డ్రైవర్లు, క్లీనర్లతో పాటు పలు గ్యాంగ్‌లు ఉంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో నిర్మానుష ప్రాంతాలు, పొదలు ఉన్న చోట్ల ట్యాంకర్లను ఆపి డీజిల్‌ను తీస్తున్నారని తెలిపారు. చోరీ చేసిన డీజిల్‌ను మార్కెట్లో తక్కువ ధరకు అమ్ముతున్నారని సమాచారం. అయితే హైవేలపై పెట్రోలింగ్ పెంచడం, డ్రైవర్లపై కఠిన నిఘా ద్వారానే ఈ దోపిడీని అరికట్టవచ్చు అని నిపుణులు సూచిస్తున్నారు. ఈ చోరీలు కేవలం ఆర్థిక నష్టన్నే కాకుండా, ప్రమాదకరంగా మారాయని పలువురు వాపోతున్నారు. వీరిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వ్యాఖ్యానిస్తున్నారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు.. రంగంలోకి సీపీ సజ్జనార్..

- **కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ కీలక సమావేశం**
- **ఇటీవల ఏర్పాటైన సిట్ అధికారులతో సీపీ సజ్జనార్ భేటీ**
- **ఫోన్ ట్యాపింగ్ కేసులో పూర్తి స్థాయి ఛార్జ్‌షీట్‌కు ఆదేశం**
- **ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని విచారించాలని నిర్ణయం.**

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**
తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక విచారణ బృందం (SIT) మరింత వేగవంతం చేసింది. ఇందులో భాగంగా కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సిట్ అధికారులతో సీపీ సజ్జనార్ మొదటిసారిగా కీలక సమావేశాన్ని నిర్వహించారు. ఈ భేటీలో కేసు పురోగతిని సమీక్షించడంతో పాటు భవిష్యత్తు కార్యాచరణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ఈ కేసులో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని, వారు ఎంతటి వారైనా వదలకుండా విచారించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.
గత పది రోజులుగా మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావును సిట్ అధికారులు కస్టోడియల్ విచారణ జరుపుతున్నారు. ఈ విచారణలో అనేక విస్తుపోయే నిజాలు మరియు కీలక సమాచారం వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రభాకర్ రావు ఇచ్చిన సమాచారం ఆధారంగా, ఈ కేసులో ప్రమేయం ఉన్న రాజకీయ నాయకులతో పాటు ఇతర ఉన్నతాధికారులను కూడా విచారించేందుకు సిట్ రంగం సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం ఈ కేసు సుప్రీంకోర్టు పరిధిలో నడుస్తున్నందున, ప్రతి అడుగులోనూ అత్యంత జవాబుదారీతనంతో వ్యవహరించాలని మరియు ఎక్కడా చిన్న తప్పు దొర్లకుండా జాగ్రత్త వహించాలని అధికారులను ఆదేశించారు.



విచారణ ప్రక్రియలో భాగంగా మొదట పూర్తిస్థాయి ఛార్జ్ షీట్ దాఖలు చేయడానికి సిట్ కసరత్తు చేస్తోంది. ఛార్జ్ షీట్ దాఖలు చేసిన వెంటనే, ఈ కుట్రలో భాగస్వాములైన రాజకీయ ప్రముఖులను మరియు అధికారులను వరుసగా పిలిపించి విచారించనున్నారు. ఇప్పటికే సేకరించిన ఆధారాలు, టెక్నికల్ డేటా మరియు ప్రభాకర్ రావు వాంగ్మూలం ఆధారంగా తదుపరి అరెస్టులు ఉండే అవకాశం ఉందని సమాచారం. ఈ భేటీతో ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ తుది దశకు చేరుకున్నట్లు కనిపిస్తోంది.

# సేవా కార్యక్రమాలకు జాతీయ గుర్తింపు

- **ఐవీఎఫ్ తెలంగాణ మహిళా విభాగానికి ఉత్తమ అవార్డు**

**తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 21 (జర్నలిస్ట్ డైరీ) :**

అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న విస్తృత సేవా, సామాజిక కార్యక్రమాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ వైశ్యపడేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు తెలంగాణ విభాగం అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త తెలిపారు. ఉత్తమ సేవలకుగాను ఐవీఎఫ్ తెలంగాణ మహిళా విభాగానికి ఉత్తమ అవార్డు లభించిందని ఈ అవార్డును అయోధ్యలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్, ఉత్తరప్రదేశ్ మంత్రి కపిల్ దేవ్ అగర్వాల్, ఐవీఎఫ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ అశోక్ అగర్వాల్ ల చేతుల మీదుగా ఐవీఎఫ్ ప్రధమ మహిళ ఉప్పల స్వప్న,ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చంద భాగ్యలక్ష్మిలకు అవార్డులు అందజేశారు. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల మహిళా విభాగాలు పోటీపడ్డప్పటికీ, తెలంగాణ మహిళా విభాగం నిరంతరం చేపడుతున్న సేవా కార్యక్రమాలు, మహిళా సాధికారత, సామాజిక బాధ్యత చర్యలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించడం విశేషంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి జాతీయ గుర్తింపు లభించి ఉత్తమ అవార్డు నందు కోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ఎమ్మెల్యేలు డాక్టర్ నీరజ్ బోరా, వేద్ ప్రకాష్ గుప్తా, అయోధ్య ఎమ్మెల్యే అనుపమ జైస్వాల్,



బీజేపీ సీనియర్ నాయకులు శ్యామ్ జాజూ, ఐవీఎఫ్ ప్రధాన కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్ గుప్త, అడ్వైజరీ సభ్యులు ముత్యాల సత్తయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నట్లు ఉప్పల శ్రీనివాస గుప్తా తెలిపారు.

# ఉచిత మెగా వైద్య శిబిరంను ప్రారంభించిన పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, డిసెంబర్, 21 (జర్నలిస్ట్ డైరీ) :**

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని మాధవరం కాలనీలో ఆర్ఎన్ సి హాస్పిటల్ వారి సౌజన్యంతో సీనియర్ నాయకులు తెల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంను పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. తెల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా అభినదనియం అని, ఇక్కడి పరిసర ప్రాంత పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని,.రోజువారి జీవనశైలిలో ప్రజలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, దీనిని నివారించేందుకు గత ఆరు నెలలుగా నిరంతరంగా హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇది నాలుగో వారం నిర్వహిస్తున్న వైద్య శిబిరమని తెలియచేసారు. ఇందులో భాగంగా.జనరల్ మెడిసిన్ సంబంధించిన వైద్యులు, స్త్రీల వైద్యులు, చిన్న పిల్లల వైద్యులు,ఎముకలకు సంబంధించిన వైద్యులు, చర్మ వైద్యులు, నేత్ర వైద్యులు, న్యూ రాలజిస్ట్, ఈఎన్టీ, వైద్యులు పాల్గొని ఉచిత వైద్య పరిక్షలతో పాటు మందులు కూడా ఉచితంగా అందించడం అభినందనీయమని డాక్టర్లను శాలువతో సన్మానించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో 18 రకాల రక్త పరీక్షలు, బీపీ, షుగర్,గైనకలజీ,ఆర్థో, ఈసీజీ, ఈఎన్టీ, దంత పరీక్షలు, కంటి పరీక్షలు, ఎక్సరే అర్హులైన వారికి ఉచిత కళ్ళ జోడులు, ఉచిత మందులు పంపిణీ వంటి మొదలగు సేవలు ఒకే చోట ఏర్పాటు చేయడం జరిగిందని, పేద ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవడం చాలా అభినందనీయమని, ఆరోగ్యం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో సామాజిక దృక్పథంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం అభినందనీయమని ఉచిత వైద్య ఆరోగ్య శిభిరాలు నిర్వహించడం చాలా గొప్ప విషయం అని, పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి ఉచిత వైద్య శిభిరాలను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. పేద ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అని తెలియచేసారు. మానవతా దృక్పతంతో ఉచితంగా మందులు పంపిణి చేసి పేదల వద్దకు నాణ్యమైన వైద్యాన్ని అందించడం ప్రభుత్వ లక్ష్యం అని, ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలియజేసారు. ఈ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్కరు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని అంతే కాకుండా సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





## కమ్మ వారి సేవా సంఘాల ఆర్థిక సహకారంతో పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు

**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 21 (జర్నలిస్ట్ డైరీ) :**

కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు అండగా నిలుస్తామని సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు అరికెపూడి గాంధీ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం, దమ్మపేట చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ వారు రాష్ట్ర సంఘం అందించిన ఆర్థిక సహకారంతో పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు అందజేశారు. కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు అరికెపూడి గాంధీ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరి జీవన్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం నుంచి చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ దమ్మపేట, మందలపల్లి సంఘాలకు ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులను ప్రోత్సహించటం కోసం ఒక్కొక్కరికి పదివేలు చొప్పున అందజేశారు. ఈ ఆర్థిక సహకారాన్ని చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ దమ్మపేట, మందలపల్లి వారు విద్యార్థులకు అందించారు. ఈ సహకారం ఈలప్రోలు ఈశ్వర సాయిరాం దమ్మపేట, మేకా భార్గవ్ దమ్మపేట, మల్లెంపల్లి చందన్ సుధాపల్లి, వల్లభనేని సాహితీ రెడ్డియాలపాడు, పునుకొల్లు రిషిత దమ్మపేటలకు రూ.50 వేలు అందించారు. ఈ సందర్భంగా ఈ ఆర్థిక సహకారాన్ని అందించిన రాష్ట్ర కమిటీకి చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోతినేని శ్రీరామ వెంకటరావు, గడ్డిపాటి సత్యం, వజ్జా శ్రీనివాసరావు, అల్లాడ రమాదేవి, కొంకా శ్రీనివాసరావు, యలమర్తి కిషోర్ కుమార్, బొల్లా మోహన్ రావు, పెనికెలపాటి కృష్ణయ్య, పెనికలపాటి హరినాయుడు పారుపల్లి భద్రం, తూమాటి మల్లేశ్వరరావు,పారుపల్లి రజిని, కిరణ్ బాబు, వసంతం పాల్గొన్నారు.

## హైడ్రా కమిషనర్ గన్‌మెన్ ఆత్మ హత్యా యత్నం

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

హైడ్రా కమిషనర్ రంగనాథ్ గన్‌మెన్ కృష్ణచైతన్య.. హైదరాబాద్ నగర శివారు హయత్‌నగర్‌లోని తన నివాసంలో ఆదివారం ఉదయం తుపాకీతో కాల్చుచుకుని ఆత్మహత్యయత్నం చేసుకున్నారు. దాంతో అతడిని కుటుంబ సభ్యులు హుటాహుటిన ఎల్బీ నగర్‌లోని కామినేని ఆసుపత్రికి తరలించారు. అతడికి వైద్యులు శస్త్ర చికిత్స నిర్వహించారు. అతడి పరిస్థితి విషమంగా వైద్యులు వెల్లడించారు. హైడ్రా కమిషనర్ రంగానాథ్ గన్‌మెన్ కృష్ణ చైతన్య ఆరోగ్యం విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు.

# సోమవారం పంచాయతీ ప్రమాణ స్వీకారానికి సర్వం సిద్ధం

- **ఆనంద్ – ప్రేమ్ కుమార్ ప్యానళ్ల మధ్య ఐక్యత సందేశం**
- **గ్రామాభివృద్ధే లక్ష్యంగా ఇరుపక్ష నాయకులు, పెద్దలు**

**షాద్నగర్, డిసెంబర్ 21 (జర్నలిస్ట్ డైరీ) :**

గ్రామ పంచాయతీలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. సోమవారం అధికారికంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి సంబంధించి ఆనంద్ ప్యానల్‌కు చెందిన వార్డు సభ్యులు, అలాగే ప్రేమ్ కుమార్ ప్యానల్ వార్డు సభ్యులు పూర్తి స్థాయిలో సన్నద్ధమయ్యారు. గ్రామంలో ఈ కార్యక్రమంపై ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ప్రమాణ స్వీకారం ప్రశాంతంగా, ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా జరగాలనే ఉద్దేశంతో ఇరుపక్షాల నాయకులు, గ్రామ పెద్దలు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. ఎలాంటి రాజకీయ విభేదాలు లేకుండా, గ్రామాభివృద్ధి దిశగా కలసి పనిచేయాలనే సంకల్పాన్ని ఈ సందర్భంగా నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం గ్రామంలో త్రాగునీటి సమస్య, పారిశుద్ధ్యం, రహదారులు, వీధి దీపాలు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై సమగ్ర కార్యాచరణ రూపొందించనున్నట్లు సమాచారం. గ్రామ ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని, ప్రతి వార్డుకు సమాన న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఇరుపక్షాల వార్డు సభ్యులు స్పష్టం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం గ్రామ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.




## ఈ నెల 24 న ముఖ్యమంత్రి కోడంగల్ పర్యటన

- **అధికారులు ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన**

**తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 21 (జర్నలిస్ట్ డైరీ) :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ నెల 24 వ తేదీన కోడంగల్ వస్తున్నట్లు వ్యక్తిగత సహాయకులు తెలిపారు. స్థానిక సర్పంచ్ ల ఎన్నికలలో కోడంగల్ నియోజకవర్గంలో గెలుపొందిన సర్పంచ్ లతో కలిసి కోస్గి లో భోజనం చేయనున్నట్లు ముఖ్యమంత్రి వ్యక్తిగత సహాయకులు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబందించిన ఏర్పాట్లను అధికారులు చేపట్టారు. కావున నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా కోరారు.



# బ్రహ్మకుమారీస్ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, డిసెంబర్ 21 (జర్నలిస్ట్ డైరీ) :**

హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ప్రాంతంలో ఉన్న ఓంశాంతి బ్రహ్మకుమారీస్ సంస్థ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేశ ప్రథమ పౌరురాలు, రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బి.సర్వేందర్ ఆధ్వర్యంలో సంస్థ ప్రతినిధులు రాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో ఉపాధ్యక్షుడు దామోదర్ గుప్తా, వైస్ చైర్మన్ రవీందర్ నాయుడు, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పోలిశెట్టి రామప్ప, పిఆర్. శిరీష నాయుడు, నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర వైస్ చైర్మన్, మరియు జనతా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్రఅధ్యక్షుడు బి.సర్వేందర్ మాట్లాడుతూ.. మానవ హక్కులు, సామాజిక న్యాయం, శాంతి సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బ్రహ్మకుమారీస్ సంస్థ సేవలు ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర వైస్ చైర్మన్, మరియు జనతా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ అశోక్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ..మహిళా హక్కులు, సామాజిక సమానత్వం, నైతిక విలువల పరిరక్షణలో బ్రహ్మకుమారీస్ సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. మహిళా సాధికారతకు ఆధ్యాత్మిక విలువలు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా సమాజంలో శాంతి, మానవత్వం, న్యాయబద్ధమైన ఆలోచనలు విస్తరించడంలో బ్రహ్మకుమారీస్ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను బలోపేతం చేస్తాయని అశోక్ కుమార్



ముదిరాజ్ తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యక్షుడు దామోదర్ గుప్తా మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా శాంతి, ఆధ్యాత్మిక చైతన్యాన్ని వ్యాప్తి చేస్తున్న బ్రహ్మకుమారీస్ సంస్థపై గర్వం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో శాంతియుతంగా సాగిందని హాజరైన అతిధులు నిర్వాహకులను కొనియాడారు.



## కమ్మ సేవా సమితి షాద్ నగర్ డివిజన్ కమిటీ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

- **2026 లో మనం నూతన వరవడితో ముందుకు వెల్లబోతున్నాం!**
- **అరికెపూడి గాంధీ**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, డిసెంబర్ 21 (జర్నలిస్ట్ డైరీ) :**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ రాసోయి హోటల్ లో కమ్మ సేవా సమితి 2026 నూతన సంవత్సర క్యాలండర్ ను కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, సీవీఆర్ న్యూస్ అధినేత చలసాని వెంకటేశ్వర రావు, పీఏసీ ఛైర్మన్, రాష్ట్ర అధ్యక్షులు అరికెపూడి గాంధీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గాంధీ మాట్లాడుతూ.. షాద్ నగర్ కమ్మ సేవా సమితి ఏర్పాటు అయిన దగ్గర నుండి గత పది సంవత్సరాలుగా వనభోజనాలకు, ఈ క్యాలెండర్ ఆవిష్కరణకు రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. వచ్చే కొత్త సంవత్సరం 2026 లో ఒక కొత్త వరవడితో ముందుకు వెళ్ల బోతునట్లు ప్రకటించారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన 5 ఎకరాల భూమికి సంబంధించిన న్యాయ పరమైన సమస్యలు చేయించుకొని, అక్కడ దాతల సహకారంతో ఒక బ్రహ్మాండమైన నిర్మాణాలు చేపట్టి, వచ్చే ఆదాయంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు, మన బంధువులకు ఉపయోగయాడే కార్యక్రమాలతో ముందుకు వెళ్తామన్నారు. మనం ఎంత చేసినా ఏడ్చే వాళ్ళు ఏడుస్తూనే ఉంటారని, వాళ్ళ కర్మకు వాళ్ళను వదిలేయాలని, వాళ్ళ రాత అంతే అన్నారు. మన కుటుంబ సభ్యులకు ఎలాంటి సమస్య, ఇబ్బంది వచ్చినా ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చలసాని వెంకటేశ్వర రావు, అధ్యక్షులు అరికెపూడి గాంధీ, కోశాధికారి నాగభూషణం, హైదరనగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు, షాద్ నగర్ కమ్మ సేవా సమితి అధ్యక్షులు పాతూరి వెంకటరావు, కార్యదర్శి పినపా ప్రభాకర్, కోశాధికారి వట్టికొండ ఏరయ్య, సలహాదారులు గుదే వసంతరావు, బదారుపల్లి నాగేశ్వరరావు, మక్కపాటి మల్లేశ్వరరావు, కొర్రపాటి శ్రీనివాస రావు, మండవ మురళీధర రావు, నాయకులు రామసుబ్బారావు, హరికృష్ణ, పీతం అనిల్, కట్టా హరి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ పితామహుడు సంత్ గాడ్గే బాబా వర్ధంతి

- **పాల్గొన్న మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు**

**తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 21 (జర్నలిస్ట్ డైరీ) :**

స్వచ్ఛభారత్ పితామహుడు సంత్ గాడ్గే బాబా వర్ధంతి సభను మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు అధ్యక్షతన రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్నరాష్ట్ర కమిటీ సభ్యులు,వక్తలు ఆ మహనీయుడి సేవలను కొనియాడుతూ భారతరత్న ఇచ్చి గౌరవించాలని, స్వచ్ఛభారత్ ఐకాన్ గా సంత్ గాడ్గే బాబా ను అధికారికంగా గుర్తించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను



కోరారు. అనంతరం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుల విస్తృత స్థాయి సమావేశంలో గత ఎనిమిది నెలలుగా నిర్విరామంగా బీసీ చైతన్యం, రాజ్యాధికారం కోసం గ్రామ గ్రామాలలో తిరుగుతూ జెండా ఆవిష్కరణలు చేస్తూ, గ్రామాలకు బీసీ ఉద్యమాలను చేరవేస్తూ, బీసీ రాజ్యాధికార కాంక్షను గ్రామ స్థాయికి చేర్చడంలో భాగస్వాములైన వారిని రాష్ట్ర కమిటీలోకి ఆహ్వానించారు. తద్వారా మొదటి రాష్ట్ర కమిటీ 54 మంది సభ్యులతో వేసి కార్యక్రమాలు నిర్వహించినందున,ఈ 54 మంది రాష్ట్ర కమిటీ సభ్యులకు నియోజకవర్గాలలో సహకరించి ఉద్యమాలను ఉధృతం కావడానికి సహకరించిన బీసీ బంధువులను రాష్ట్ర కమిటీలోకి తీసుకోవడం జరిగింది. తద్వారా రాష్ట్ర కమిటీని విస్తృత పరచడం ద్వారా బీసీ ఉద్యమాన్ని ఉగ్రరూపం దాల్చేలా ఊగించడానికి, భవిష్యత్తులో బీసీల రాజ్యాధికారం సాధించడానికి ఉపయోగపడుతుంది అని రాష్ట్ర అధ్యక్షులు విచ్చేసిన రాష్ట్ర కమిటీ నూతన సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గడ్డం నర్సింహ్మా గౌడ్, పూస నర్సింహ్మా బెస్త,దేవేందర్ జీ, కోలా భాస్కర్, రిటైర్డ్ ఏసీపీ నారాయణ రజక, గోధా మల్లిఖార్జున్ గౌడ్, మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర, ఆవుల వెంకన్న యాదవ్, సిలివేరు శంకర్ ప్రజాపతి, గోపీ రజక, చుక్కల సత్యనారాయణ గంగపుత్ర, దుర్గా రాణి, చంద్రశేఖర్ గౌడ్, బ్రహ్మయ్య రజక, శ్రీగాది కృష్ణయ్య, పెండెం లక్ష్మణ్, మారోజు రాజు చారి, కొంపోజు నరహరి చారి, సదాశివుడు, యారాల ప్రకాష్, నాంపల్లి రవి, కేశవ్ గంగపుత్ర, పూస రవి గంగపుత్ర, దువ్వల శ్రీకాంత్ గంగపుత్ర, గుడిసె ప్రభు గంగపుత్ర, దొర్తుల శ్రీనివాస్ గంగపుత్ర, పెంటం ప్రసాద్ గంగపుత్ర, బీసీ మేధావులు, విద్యావేత్తలు, బీసీ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# బ్రిటిష్ పాలన కంటే బీజేపీ పాలన అధ్వాన్నం : ఒక విశ్లేషణ

ప్రపంచ అసమానత నివేదిక 2026, భారతదేశం యొక్క ఆర్థిక నిర్మాణం గురించిన ఒక కఠినమైన సత్యాన్ని బహిర్గతం చేస్తుంది: దేశంలో అసమానత అత్యంత ఎక్కువగా, మరింత పట్టుదలగా నిలిచి ఉంది. ఇటీవలి డేటా ప్రకారం, సమాజంలోని అత్యంత ధనిక వర్గాలు జాతీయ ఆదాయం మరియు సంపదలపై అధికంగా ధనికులు, కార్పొరేట్ వర్గాలు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. అయితే అత్యధిక మంది ప్రజలు — ముఖ్యంగా దిగువ వర్గం, మధ్య తరగతి ప్రజలు ఆర్థిక వాటాలో చాలా స్వల్ప భాగాన్ని మాత్రమే పొందుతున్నారు. ఈ విశ్లేషణ, ఆదాయ విస్తరణ, సంపద కేంద్రీకరణ, సామాజిక స్తరీకరణ, కార్మిక భాగస్వామ్యం, ప్రభుత్వ విధాన ప్రభావం వంటి ముఖ్యమైన రంగాల్లో తాజా డేటాను విడదీసి, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పరిపాలనా కాలంలోని పోకడలపై ఒక సమగ్రమైన, విమర్శనాత్మక దృక్కోణాన్ని అందిస్తుంది.

**1. ఆదాయ విస్తరణ:**

ధనవంతులు, కార్పొరేట్ కంపెనీలకు అధిక సంపద చేకూరేలా బీజేపీ పాలనా వారికి అనుకూలంగా ఉంది. ఇటీవల ప్రపంచ అసమానత నివేదిక ప్రకారం, భారతదేశంలో ఆదాయ అసమానత ప్రపంచంలోనే అత్యంత ఎక్కువగా ఉన్న దేశాలలో ఒకటిగా ఉంది.10 శాతం సంపన్నులే జాతీయ ఆదాయంలో సుమారు 58 శాతాన్ని పొందుతున్నారు, అయితే దిగువ 50 శాతం ప్రజలు 15 శాతం మాత్రమే పొందుతున్నారు. వాస్తవ అర్థంలో, ఇది ధనవంతులు ఆర్థిక వృద్ధి అలాగే అవకాశాలలో అసమానమైన వాటాను ఆక్రమించుకుంటున్నారని, మిగతా మెజారిటీ ప్రజల అర్జితాలు స్థిరంగా లేదా నిరోధించబడుతున్నాయని అర్థం.

ఈ అంకెలు కేవలం సైద్ధాంతిక శాతాలు మాత్రమే కాదు; మిలియన్ల మంది ప్రజలు భారతదేశం యొక్క నమోదైన జిడిపి వృద్ధి నుండి చాలా తక్కువ ప్రయోజనాన్ని చూస్తున్న ఒక సామాజికఆర్థిక వాస్తవికతను సూచిస్తాయి. మునుపటి నివేదికలతో (ఉదాహరణకు, 2022 నివేదికలో దిగువ 50 శాతం వాటా కేవలం 13 శాతంగా చూపబడింది) పోల్చినప్పటికీ, కేవలం అల్పమైన మెరుగుదలే కనిపించింది, అలాగే అది సమాన విస్తరణ నుండి ఇంకా దూరంగానే ఉంది. గుర్తించదగ్గ విషయమేమిటంటే, బీజేపీ పదేళ్ల పాలనలో (2014-2024), ఆర్థిక వృద్ధి వివరణలు అధిక జిడిపి అంకెల ద్వారా ఆధిపత్యం చెలాయించబడ్డాయి, కానీ లాభాల విస్తరణ చాలా వరకు ఎగువ వర్గం వైపుకు వంగింది. ఆర్థిక సరళీకరణ, పన్ను సంస్కరణలు మరియు నియంత్రణ శిథిలీకరణ కార్మిక వర్గం వేతన సంపాదకులు లేదా చిన్న ఉత్పాదకులకు బదులుగా పెట్టుబడి మరియు కార్పొరేట్ ప్రయోజనాలకు అనుకూలంగా ఉండేలా చేయబడ్డాయి. జిడిపి వృద్ధి కొలమానాలు మెరుగుపడినప్పటికీ, తక్కువ మరియు మధ్యతరగతి వర్గాల మధ్యమ ఆదాయాలు స్థిరంగా ఉన్నాయి లేదా చాలా తక్కువగా పెరిగాయి, దీనివల్ల సాపేక్ష వంచన మరింత దారుణంగా మారింది. ఇది ఒక ప్రాథమిక పాలనా వైఫల్యాన్ని వెల్లడిస్తుంది: సమ్మిళిత వృద్ధి కంటే ప్రధాన ముఖ్యాంశాల వృద్ధి రేట్లకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.

**2. సంపద కేంద్రీకరణ: ఎగువ వర్గంలో తీవ్రమైన సంచయం:**

నివేదిక ఇంకా ఈ విషయాన్ని హైలైట్ చేస్తుంది. భారతదేశంలో అగ్ర వర్గం 10 శాతం ధనవంతులు మొత్తం సంపదలో సుమారు 65 శాతాన్ని కలిగి ఉన్నారు. అగ్ర వర్గం (కార్పొరేట్ వర్గాలు) 1 శాతం వ్యక్తులు మొత్తం సంపదలో సుమారు 40 శాతాన్ని నియంత్రిస్తున్నారు.

కొద్దిమంది చేతుల్లోని ఈ సంపద కేంద్రీకరణ కేవలం ఒక గణాంక వ్యత్యాసం మాత్రమే కాదు

బీజేపీ ప్రభుత్వం ఏకపక్షంగా దానికి వర్గాలకు కీడు చేసే ఆర్థిక విధానంలోని నిర్మాణాత్మక పక్షపాతానికి లక్షణం. కార్పొరేట్ పన్ను తగ్గింపులు, సరళ విదేశీ పెట్టుబడి నియమాలు మరియు బలహీనమైన సంపద పునర్విస్తరణ యంత్రాంగాలు వంటి విధానాలు ఇప్పటికే శక్తివంతమైన ఆర్థిక కారకులను బలోపేతం చేశాయి. అదే కాలంలో, సమాజంలోని దిగువ సగం ప్రజలు చాలా వరకు ఆర్థికంగా ఆదుకొనే పనులు , ఉద్యోగాలు, ఉపాధి సౌకర్యాలు లేక దరిద్రులుగానే ఉన్నారు, వారికి సంపద లేదా ఉత్పాదక మూలధనం యాజమాన్యం చాలా తక్కువ.

ఈ అసమాన యాజమాన్యం మెజారిటీ ప్రజలకు ఆర్థిక చలన శీలతను తీవ్రంగా పరిమితం చేస్తుంది. అలాగే నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ, విద్య, ఆర్థిక భద్రతకు పరిమిత ప్రాప్యత కలిగిన శాశ్వత తక్కువవర్గాన్ని సృష్టిస్తుంది.



**3. లింగ మరియు కార్మిక భాగస్వామ్యం-ఆదాయం మించిన అసమానత:**

ప్రపంచ అసమానత నివేదిక, భారతదేశంలో మహిళా కార్మిక భాగస్వామ్యం చాలా తక్కువగా ఉంది .సుమారు 15.7 శాతంగా ఉన్నట్లు మరియు గత దశాబ్దంలో ఎలాంటి మెరుగుదల లేదని సూచిస్తుంది.

ఈ విపత్తరమైన గణాంకం ఒక లోతైన సామాజికఆర్థిక సమస్యను ప్రతిబింబిస్తుంది. కార్యశక్తిలో మహిళలు తక్కువగా ఉండటం గృహ ఆదాయాలను మాత్రమే కాదు, విధాన రూపకల్పన ప్రాధాన్యతలలో సగం జనాభాను నిర్లక్ష్యం చేయడాన్ని కూడా ప్రతిబింబిస్తుంది. "స్వనియోజిత ఉద్యోగం" లేదా "స్కిల్ డెవలప్మెంట్"పై దృష్టి సారించిన ప్రభుత్వ కార్యక్రమాలు భద్రత, సామాజిక నియమాలు, సంరక్షణ బాధ్యతలు మరియు సురక్షిత ఉపాధి అవకాశాల లేకపోవడం వంటి నిర్మాణాత్మక అవరోధాలను పరిష్కరించడంలో ఎక్కువగా విఫలమయ్యాయి, ఇవి మహిళలను ఔపచారిక ఆర్థిక వ్యవస్థ నుండి బయట ఉంచుతాయి.

అందువల్ల, భారతదేశంలో అసమానత కేవలం ఆదాయం గురించి మాత్రమే కాదు; ఇది లింగ వివక్ష, కార్మిక మార్కెట్ బహిష్కరణ మరియు ఆర్థిక విధాన వైఫల్యాలతో కూడిన సామాజిక నియమాలతో అంతర్గతంగా ముడిపడి ఉంది.

**4. కులం మరియు సామాజిక స్తరీకరణ:**

సమాజంలో వేళ్లు పాతుకుపోయిన అసమానత వర్గానికి మించి, భారతదేశంలోని అసమానతకు ఒక కీలకమైన కుల కోణం ఉంది. సంపద విస్తరణ యొక్క ప్రత్యేక విశ్లేషణ చూపిస్తుంది, భారతదేశంలోని బిలియనేర్లలో దాదాపు 90 శాతం మంది ఉన్నత కులాల నుండి వచ్చారు.అలాగే అత్యంత ధనికులలో షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్యం లేదు.

ఇది ఆర్థిక అసమానత శతాబ్దాలుగా కొనసాగుతున్న సామాజిక శ్రేణుల ద్వారా మరింత తీవ్రమవుతుందని హైలైట్ చేస్తుంది. బీజేపీ ప్రభుత్వం తరచుగా వెనుకబడిన సముదాయాలకు అనుకూల చర్య మరియు అభివృద్ధిని ప్రచారం చేసినప్పటికీ, వాస్తవం ఏమిటంటే సంపద మరియు ప్రాప్యత చారిత్రాత్మకంగా ప్రయోజనం పొందిన కుల గుంపుల పక్షానే భారీగా వంగి ఉంది. ఈ నిరంతర బహిష్కరణ సంక్షేమ చర్యల ప్రభావాన్ని తగ్గిస్తుంది మరియు తరతరాలుగా అసమానతను శాశ్వతం చేస్తుంది.

**5. విధాన ప్రతిస్పందన- నిర్మాణాత్మక అసమానత:**

ప్రభుత్వ విధానాలను విమర్శనాత్మకంగా విశ్లేషిస్తే, ఒక నమూనా కనిపిస్తుంది: స్థూల ఆర్థిక సంస్కరణలు మూలధన లాభాలు మరియు కార్పొరేట్ లాభదాయకతకు అనుకూలంగా ఉంటాయి. అయితే పునర్విస్తరణ యంత్రాంగాలు బలహీనంగా ఉంటాయి. పెరుగుతున్న అసమానతను పరిష్కరించడానికి పురోగామి పన్ను విధానం, సంపద పన్ను లేదా సామాజిక ఖర్చులపై గణనీయమైన సంస్కరణలు జరగలేదు. ఆరోగ్యం, విద్య మరియు సామాజిక భద్రత వంటి ప్రజా సేవలు ఇంకా నిధులు తక్కువగా ఉన్నాయి లేదా అసమానంగా అందుబాటులో ఉన్నాయి. ఇది సంపదఆదాయ వ్యత్యాసాన్ని బలోపేతం చేస్తుంది.

డీమానిటైజేషన్ (2016) మరియు వస్తు సేవా పన్ను (జిఎస్టీ) (2017) వంటి విధానాలు, ఆర్థిక వ్యవస్థను ఔపచారికం చేయడానికి ఉద్దేశించినప్పటికీ, లక్షలాది మంది జీవనోపాధిని కలిగిన చిన్న వ్యాపారాలు మరియు అనధికారిక రంగాన్ని కూడా బాధించాయి, వారిని మరింత దుర్బల స్థితికి నెట్టాయి. అటువంటి సంస్కరణలు అనధికారిక కార్మికుల కోసం తగిన నష్టపరిహార చర్యలు లేకపోవడం, ఆదాయ అభద్రతను మరింత దారుణం చేసింది. పండితులు మరియు విమర్శనాత్మక విశ్లేషకులు కార్మిక మార్కెట్లు మరియు చిన్న స్థాయి ఉత్పత్తిలో ఈ విచ్ఛిన్నతలను అసమానత పెరుగుదలకు తోడ్పడే శక్తులుగా సూచించారు.

ఇంకా, అధిక ఆదాయాలు మరియు సంపదపై లక్ష్యంగా, పురోగామి పన్ను విధానం లేకపోవడం పునర్విస్తరణ ప్రయత్నాలను తీవ్రంగా అడ్డుకుంటుంది. ఎగువ శ్రేణి వ్యక్తులు చట్రాలు మరియు ప్రాధాన్య పన్ను ఉపచర్యల నుండి ప్రయోజనం పొందుతూనే ఉంటారు, అయితే జిఎస్టీ వంటి పరోక్ష పన్నులు ముఖ్యమైన వినియోగంపై పేద కుటుంబాలను అసమానంగా ప్రభావితం చేసే బరువును విధిస్తాయి.

**6. అసమానత ఎందుకు ముఖ్యమైనది:**

సామాజిక మరియు రాజకీయ పరిణామాలు

ఆదాయం మరియు సంపద కేంద్రీకరణ ఆర్థిక ఫలితాలను మాత్రమే కాదు, రాజకీయ శక్తి మరియు ప్రజాస్వామ్య వ్యక్తీకరణను కూడా వికృతం చేస్తుంది. మీడియా, రాజకీయాలు మరియు విధాన ఎజెండాలపై గణనీయమైన ప్రభావాన్ని కలిగి ఉన్న ధనిక అభిజన వర్గం, తమ ప్రయోజనాలను మరింత దృఢపరిచే చట్టాలను రూపొందించగలదు. ఇది ప్రజాస్వామ్య ఆదర్శాలను తగ్గించి, సమాన అభివృద్ధికి ఏజెండాగా రాష్ట్రం యొక్క సామర్థ్యాన్ని తగ్గిస్తుంది.

అసమానత సామాజిక సామరస్యంపై తిరోగమన ప్రభావాన్ని కూడా చూపుతుంది. ఇది సామాజిక ఉద్వేగాలు, నేరం మరియు మానసిక ఆరోగ్య ఒత్తిళ్లను మరింత తీవ్రతరం చేస్తుంది. సంస్థలపై నమ్మకాన్ని తగ్గిస్తుంది. తమ అర్హతలకు తగిన సురక్షిత ఉపాధిని కనుగొన లేని చదువుకున్న మరియు నైపుణ్యం కలిగిన యువత నిరాశ చెందుతున్నారు. ఇది రాజకీయ అసంతృప్తి మరియు సామాజిక విచ్ఛిన్నతను మరింత పెంచుతుంది.

చివరిగా....సమ్మిళిత విధానం లేని అసమానత శాశ్వతంగా ఉండదు

ప్రపంచ అసమానత నివేదిక స్పష్టంగా చూపిస్తుంది, బీజేపీ పాలనలో, భారతదేశం అధిక జిడిపి వృద్ధి రేట్లు వంటి విశేషమైన స్థూల ఆర్థిక కొలమానాలను సాధించినప్పటికీ, విస్తరణ ఫలితాలు లోతైన లోపాలను బహిర్గతం చేస్తున్నాయి. ఆదాయ వాటాలు ధనవంతుల వైపు భారీగా వంగి ఉన్నాయి, సంపద అసమానంగా కేంద్రీకృతమై ఉంది మరియు కార్మిక మార్కెట్ భాగస్వామ్యం ముఖ్యంగా మహిళలకు,సరిగా పనిచేయడం లేదు. ప్రస్తుత విధానాలు వేళ్లు పాతుకుపోయిన అసమానతలను అర్థవంతంగా మళ్ళించలేదు; బదులుగా, అవి కొన్ని విభజనలను ఐచ్ఛికంగా దోహదపడేలా చేశాయి.

నిజంగా సమ్మిళితమైన అభివృద్ధి ఎజెండాకు అత్యవసర సంస్కరణలు అవసరం: పురోగామి పన్ను వ్యవస్థలు, సామాజిక వస్తువులపై విస్తరించిన ప్రజా పెట్టుబడి, అమలు చేయదగిన కార్మిక రక్షణలు మరియు వెనుకబడిన సామాజిక గుంపుల శక్తీకరణ. ఇవి లేకుండా, సమాన వృద్ధి యొక్క వాగ్దానం నెరవేరని ఆకాంక్షగానే ఉంటుంది మరియు ఆర్థిక అసమానత భారతదేశం యొక్క రాజకీయ, సామాజిక మరియు నైతిక భూదృశ్యాన్ని కొనసాగించడం మూలంగా రూపుదిద్దుతూనే ఉంటుంది.

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్.
9849328496.





## జగ్గంపేటలో వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**జర్నలిస్ట్ డైరీ, జగ్గంపేట (డిసెంబర్ 21):**

రాష్ట్రవ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రి తోట నరసింహం ఆధ్వర్యంలో ఆదివారం జగ్గంపేట పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రస్తుత ఎంపీటీసీలు, పలువురు సర్పంచులు హాజరయ్యారు. ముందుగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం జగ్గంపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరాన్ని తోట నరసింహం స్వయంగా ప్రారంభించి పర్యవేక్షించారు. ఈ శిబిరంలో ఆయన తనయుడు, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీరాంజీ మొదటిగా రక్తదానం చేయగా, అనంతరం పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యవసర చికిత్స అవసరమైన వారికి అందజేస్తామని తోట నరసింహం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ ఆదేశాల మేరకు జగ్గంపేట నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. వైఎస్ జగన్ హయాంలో ఏర్పాటు చేసిన 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం కూటమి ప్రభుత్వం చేసిన అన్యాయమని ఆయన విమర్శించారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఒక కోటి నాలుగు లక్షల 11,136 సంతకాలు సేకరించి గౌరవనీయులైన గవర్నర్‌కు సమర్పించామని తెలిపారు. ఏ ప్రభుత్వం అయినా ప్రజల మద్దతుతోనే ముందుకు సాగాలని, కానీ కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం నశించిందని ఆయన వ్యాఖ్యానించారు. "ఏజెన్సీ అంటే జగన్ కంచుకోట" అని పేర్కొంటూ, 2014 నుంచి తనతోపాటు పనిచేస్తున్న పార్టీ కార్యకర్తలు, నాయకులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగన్ కు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన చంద్ర బాబు

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇవాళ జగన్ 53వ జన్మదినం సందర్భంగా చంద్రబాబు ఎక్స్ లో ఒక సందేశం పోస్ట్ చేశారు. 'శ్రీ వైఎస్ జగన్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన దీర్ఘాయుష్షుతో, ఆరోగ్యంగా జీవించాలని కోరుకుంటున్నాను' అని చంద్రబాబు కాంక్షించారు.2024 ఎన్నికల్లో టీడీపీజనసేనబీజేపీ కూటమి వైఎస్సార్‌సీపీని ఘోరంగా ఓడించి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఈ శుభాకాంక్షలు ప్రత్యేకంగా నిలిచాయి. చంద్రబాబుజగన్ మధ్య గతంలో తీవ్రమైన రాజకీయ విభేదాలు, విమర్శలు ఉన్నప్పటికీ, ఈ సందర్భంగా మానవీయ కోణం బయటపడింది.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా కూడా జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

SV6 NEWS
సమగ్ర సమాచార వారధి
SV6 దైవమ్
ఆధ్యాత్మిక వారధి
24/7 SV6 NEWS
మరియు
ఆధ్యాత్మిక వారధి SV6దైవమ్ యూట్యూబ్
ప్రసారాలు అనునిత్యం మీకోసం

# నాణ్యమైన విద్యే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- **టీఆర్టీఎఫ్ విద్యా సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు**

**తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 21 (జర్నలిస్ట్ డైరీ) :**




విద్యారంగాన్ని సమూలంగా బలోపేతం చేసి దేశానికే ఆదర్శంగా నిలపాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. హైదరాబాద్ నాగోల్‌లో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) 80 వసంతాల అభ్యుదయోత్సవవిద్యా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారని, అదే ఉద్యమ స్ఫూర్తితో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యాశాఖలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించేందుకు స్వయంగా ముఖ్యమంత్రే విద్యాశాఖ బాధ్యతలు చూస్తున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 37 వేల మంది ఉపాధ్యాయులకు బదిలీలు, 23 వేల మందికి పదోన్నతులు కల్పించామని, 11 వేల టీచర్ పోస్టుల భర్తీ కోసం డీఎస్సీ నిర్వహించి కేవలం నాలుగు నెలల్లోనే నియామకాలు పూర్తి చేయడం రికార్డు స్థాయిలో జరిగిందన్నారు. విద్యారంగంలో సమూల సంస్కరణల కోసం విద్యా కమిషన్ ఏర్పాటు చేశామని, కమిషన్ సూచనలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఆర్థిక సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సదస్సులో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులను పాఠశాలల్లో ప్రశాంతంగా ఉంచే బాధ్యత ప్రభుత్వదేనని అన్నారు. బదిలీలు, పదోన్నతుల సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని, 317 జీవో బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం వెనుకడుగు వేయదని స్పష్టం చేశారు. గత పాలనలో నెలల తరబడి వేతనాలు ఆలస్యమయ్యాయని, ప్రస్తుతం ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో రాష్ట్రంలో నూతన ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను అన్ని సౌకర్యాలతో నిర్మిస్తున్నామని తెలిపారు. ఇది విద్యావ్యవస్థలో కీలక మార్పుగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాసిం, పాఠశాల విద్యాశాఖ అదనపు డైరెక్టర్ కందిమల్ల లింగయ్య, వరంగల్ ఆర్జేడి నారాయణరెడ్డిలతోపాటు విద్యాశాఖ ఉన్నతాధికారులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సుమారు మూడు వేల మంది టీఆర్టీఎఫ్ ప్రతినిధులు ఈ విద్యా సదస్సుకు హాజరయ్యారు.

# మనవారెక్కడ? ఉపాధి ఎవరిది? ఆత్మపరిశీలన అవసరం

- **నియోజకవర్గం ప్రతినిధి వాయిస్-అరపుల నర్సిములు**

**షాద్నగర్, డిసెంబర్ 21 (జర్నలిస్ట్ డైరీ) :**

నేడు మన సమాజం ఒక విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. పక్క దేశంతో పోరాడి స్వాతంత్ర్యం సాధించుకున్నాం. పక్క రాష్ట్రంతో ఉద్యమించి ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం. ఉమ్మడి జిల్లాల నుంచి మండలాలు, చివరికి గ్రామ పంచాయతీల వరకు మన పాలనను మనమే ఏర్పరుచుకున్నాం. అయితే ఇంత సాధించిన మనం, ఉపాధి విషయంలో మాత్రం పరాధీనులమవుతున్నామా? అనే ప్రశ్న ఇప్పుడు తలెత్తుతోంది. నేడు ఇంటిపనుల నుంచి వంట పనుల వరకు, పాడి పరిశ్రమల నుంచి పంట పొలాల వరకు, కర్మాగారాలు, మాల్లు, హోటళ్లు, రెస్టారెంట్లు మాత్రమే కాకుండా గ్రామీణ వ్యవసాయ పనుల్లో కూడా అధికంగా పొరుగు రాష్ట్రాల కార్మికులే కనిపిస్తున్నారు. పట్టణాల సంగతి సరే, చివరికి మారుమూల గ్రామాల్లో కూడా మనవారి స్థానంలో బయటి వారే పనిచేస్తుండటం ఆలోచించాల్సిన విషయం.

**ఇది మన యువత చేతకానితనమా? లేక పని పట్ల మన దృక్పథమా?**

నిజంగా చెప్పాలంటే మన యువతకు శక్తి లేదు అని చెప్పలేం. శారీరకంగా, మానసికంగా పనిచేయగల సామర్థ్యం ఉన్నప్పటికీ, కొన్ని పనులను చిన్నవిగా, తక్కువగా చూడటం వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది. "ఈ పని మనకేం అవసరం", "ఇది మన స్థాయి కాదు" అనే భావన సమాజంలో లోతుగా నాటుకుపోయింది. ఇంకొకవైపు యజమానుల ఆలోచనా విధానమూ ఇందుకు కారణమే. పొరుగు రాష్ట్రాల కార్మికులు తక్కువకు పనిచేస్తారని, మనవారు ఎక్కువ డిమాండ్ చేస్తారని ఒక సాధారణ అభిప్రాయం ఉంది. తక్షణ లాభం కోసం తీసుకునే ఈ నిర్ణయాలు దీర్ఘకాలంలో మన ప్రాంతానికే నష్టాన్ని కలిగిస్తున్నాయి. ఉపాధి బయటకు వెళ్లిపోతోంది, మన యువత వలస బాట పడుతోంది, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలహీనమవుతోంది. ఇది ఎవరికీ వ్యతిరేకంగా చెప్పాల్సిన విషయం కాదు. ప్రతి ఒక్కరికీ జీవనోపాధి హక్కు ఉంది. పొరుగు రాష్ట్రాల వారిని అడ్డుకోవాలన్న ఉద్దేశం లేదు. కానీ మనవారిని పక్కన పెట్టి, అవకాశాల నుంచి దూరం చేయడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్న మాత్రం తప్పకుండా వేయాలి. మన యువతకు, మహిళలకు, పురుషులకు తగిన శిక్షణ ఇచ్చి, స్థానిక ఉపాధిలో భాగస్వాములుగా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై, ప్రజా ప్రతినిధులపై ఉంది. ఈ మార్పు ప్రభుత్వంతోనే ఆగిపోవాల్సిన అవసరం లేదు. యజమానులు స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రజా ప్రతినిధులు ఉపాధి విధానాలపై దృష్టి పెట్టాలి. యువత పని చిన్నదని కాకుండా, జీవితం పెద్దదని గుర్తించాలి. సమాజం శ్రమను గౌరవించే సంస్కృతిని పెంపొందించాలి. రాష్ట్రాన్ని సాధించుకున్నాం గానీ, ఉపాధిని కాపాడుకోలేకపోతే ఆ విజయం అర్థం కోల్పోతుంది. మన చేతులతో మన ఊర్లను నిర్మించుకున్నప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. ఇప్పటికైనా ఒక్కసారి ఆలోచిద్దాం - మనవారిని కలుపుకొని ముందుకు సాగుదాం.




## అగ్నిమాపక కేంద్ర నిర్మాణానికి సన్నాహాలు

- **జిల్లా ఫైర్ అధికారి బి. కేశవులు.**

**ఎల్బీనగర్, డిసెంబర్ 21 (జర్నలిస్ట్ డైరీ) :**

మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ డివిజన్‌లో అగ్నిమాపక కేంద్ర నిర్మాణానికి సన్నాహాలు చేపడుతున్నట్లు రంగారెడ్డి జిల్లా ఫైర్ అధికారి 2 బి. కేశవులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఫైర్ అధికారి కేశవులు, జిల్లా సహాయక అగ్నిమాపక అధికారి (ఎల్బీనగర్) బి.శ్రీనయ్య సూచనలతో ఆదివారం స్థలంలో సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బి. కేశవులు మాట్లాడుతూ.. సరూర్ నగర్, బాలాపూర్ ప్రజల అగ్ని ప్రమాద సంక్షేమం దృష్టా గత రెండు సంవత్సరాల క్రితం ఎల్బీనగర్ ఫైర్ స్టేషన్ ను మంజూరు చేయడం జరిగింది అని అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, వాహనాలతో ఎల్బీనగర్ డివిజన్ హెడ్ ఆఫీస్ మంజూరు చేయడం జరిగింది అని అన్నారు. ఫైర్ స్టేషన్ నిర్మాణానికి గతంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ 900 గజాల స్థలమును అగ్ని మాపక కేంద్ర నిర్మాణానికి సరూర్ నగర్ లో మంజూరు చేయడం జరిగిందని, 2026 సంవత్సరానికి గాను అగ్ని మాపక కేంద్ర నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ కేంద్ర అగ్ని మాపక అధికారి పి. శ్రీధర్, ఎల్బీనగర్ కేంద్ర అగ్ని మాపక అధికారి 2 బి.నరసింహ, సిబ్బంది పాల్గొన్నారు.



# షాద్‌నగర్ కోర్టు కాంప్లెక్స్‌లో విజయవంతంగా ముగిసిన లోక్ అదాలత్

- **917 కేసులకు రాజీ పరిష్కారం – రూ.11.53 లక్షల జరిమానా వసూలు**
- **రాజీ మార్గమే రాజమార్గం**
- **న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్. స్వాతి రెడ్డి**

**షాద్‌నగర్, డిసెంబర్ 21 (జర్నలిస్ట్ డైరీ) :**

షాద్‌నగర్ కోర్టు కాంప్లెక్స్‌లో ఆదివారం నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమం ఘనంగా, విజయవంతంగా ముగిసింది. 16వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్.స్వాతి రెడ్డి ఆదేశాల మేరకు ఈ లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలు రకాల సివిల్, క్రిమినల్ కేసులు రాజీ మార్గంలో పరిష్కారమయ్యాయి.

లోక్ అదాలత్‌లో బ్యాంకు కేసులు, టెలిఫోన్ డిపార్ట్మెంట్ కేసులు, క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, పిట్టి కేసులు వంటి అనేక వివాదాలను పరస్పర అంగీకారంతో పరిష్కరించారు. కక్షిదారులు స్వచ్ఛందంగా పాల్గొని రాజీ కుదుర్చుకోవడం విశేషంగా నిలిచింది. దీంతో కోర్టులపై భారం తగ్గడమే కాకుండా, ప్రజలకు తక్షణ న్యాయం లభించినట్లయిందని అధికారులు తెలిపారు. ఈ లోక్ అదాలత్ కార్యక్రమంలో 4 బ్యాంకు కేసులు, 29 టెలిఫోన్ డిపార్ట్మెంట్ కేసులు, 326 క్రిమినల్ కేసులు, 1 సివిల్ కేసు, 557 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, మొత్తం కలిపి 917 కేసులు పరిష్కరించబడ్డాయి. డ్రంక్ అండ్ డ్రైవ్, పిట్టి కేసుల ద్వారా రూ.11,53,140 జరిమానా వసూలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్. స్వాతి రెడ్డితో పాటు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పట్టణ న్యాయవాదులు పాల్గొన్నారు. అలాగే బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాలరావు, ప్రధాన కార్యదర్శి గుండు బావి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ చంద్రశేఖర్, జయమ్మ, విజయ్ కుమార్ గౌడ్, నరేంద్రనాథ్, శ్రీనివాస్ మూర్తి, షానాబ్, శ్వేత, గంతల నాగరాజు, పిపి శేఖర్ ఆచారి, జి. రమేష్ తదితర న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది హాజరయ్యారు. లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో విశేష కృషి చేసిన న్యాయవాదులు, పోలీసు అధికారులు, కోర్టు సిబ్బందిని ఎస్. స్వాతి రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని వివాదాలకు శాశ్వత పరిష్కారం పొందాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు.





# గ్రామాలలో మొదలైన బిజెపి ప్రభంజనం

- **కాంగ్రెస్, బీఆర్ఎస్ ల నుండి బీజేపీలో చేరిన ఉత్తరాశిపల్లి గ్రామస్తులు**
- **కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, డిసెంబర్ 21 (జర్నలిస్ట్ డైరీ) :**



కొందుర్గు మండలం ఉత్తరాశిపల్లి గ్రామానికి చెందిన వంద మంది కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యకర్తలు బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో షాద్ నగర్ లోని వారి కార్యాలయంలో కాషాయ కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలలో కాషాయ శకం మొదలైందని, నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతున్న తీరును చూసి యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరడానికి ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ ద్వారానే దేశం అన్ని రంగాలలో దూసుకుపోతుందని, ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కొందుర్గు మండలంలో 28 వార్డులు, ఒక సర్పంచ్, ఉప సర్పంచ్ గెలిచి 16 గ్రామాలలో పార్టీ ప్రాతినిధ్యాన్ని ప్రారంభించిందని అన్నారు. బిజెపి ప్రభంజనం మొదలైందని దానిని ఆపడం ఎవరి తరం కాదని అన్నారు. పార్టీలో చేరిన వారిలో మల్గ లక్ష్మయ్య, మల్గ రమేష్, మల్లేష్, మల్గ శివ, మల్గబిక్షపతి, చాకలి ఆంజనేయులు,మంగలి, వినయ్, మంగలి అనిల్, మంగలి బుగ్గయ్య, ఈర్గాని రమేష్,ఇరుగాని అరుణ్ ,సాయి,మాణిక్ ప్రభు, శ్రీనివాస్ రెడ్డి, కమ్మరి గణపతి,కత్తి రాజు, మలగ మల్లేష్, మల్గ విజయ్, మల్గ శ్రీరామ్, ఆనంద్ ,కార్తీక్ ,మహేష్, కుమార్ ,శివ చరణ్, సాకలి మల్లేష్,మన్న చంద్రయ్య, చాకలి రమేష్, చాకలి సదానందం, బోయ రామస్వామి, బోయ రాజు,మల్గ భీమయ్య,దొడల శేఖర్, మలగ వెంకటయ్య, మల్గ కొమురయ్య, నితిన్, సాలె రాము, చాకలి శంకర్, వినీత్ రెడ్డి ,బోయ లక్ష్మయ్య, ఆరేళ్ల కార్తీక్ ,బోయ నవీన్, బోయ జంగయ్య, ఎం లక్ష్మణ్ ,పవన్ చారి, బేనూరి మహేష్, సాలె మహేష్ ,మల్లె శేఖర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బోయ శంకర్, పర్వతాపూర్ సర్పంచ్ బోయ అశోక్, ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి, మంగలి యాదయ్య, మరాఠి సురేష్, పోతుల శ్రీకాంత్, విజయ్ కుమార్ పాల్గొన్నారు..



## కొత్తపేట 4వ వార్డులో తీరిన త్రాగునీటి సమస్య

- **ఎన్నికల హామీ నిలబెట్టుకున్న వార్డు సభ్యురాలు పసుల స్వప్న**
- **సొంత ఖర్చులతో నూతన బోర్ వేయించి ఆదర్శంగా నిలిచిన ప్రజాప్రతినిధి**

**షాద్నగర్, డిసెంబర్ 21 (జర్నలిస్ట్ డైరీ) :**

కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామం 4వ వార్డులో గత కొంతకాలంగా నెలకొన్న తీవ్ర త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. వార్డులోని ప్రజలు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ వార్డు సభ్యురాలు పసుల స్వప్న స్వయంగా ముందుకొచ్చి ఆదివారం నూతన బోర్‌ను సొంత ఖర్చులతో వేయించారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న వార్డు సభ్యురాలికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే స్పందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు నవీన్ కుమార్, మల్లేష్ యాదవ్, జమాల్ ఖాన్, నరేష్ యాదవ్, ఉపసర్పంచ్ కర్నాటి దర్శన్, సీనియర్ నాయకులు కుంటి లక్ష్మయ్య, జగన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, బండారి దశరథ, గొడుగు కృష్ణయ్య పాల్గొన్నారు. అలాగే భారాస గ్రామ కమిటీ అధ్యక్షులు గణేష్ గౌడ్, వార్డు సభ్యులు అల్లే ప్రవళిక సంతోష్, చుక్క శ్రీను, కాకునూర్ కృష్ణతో పాటు పెరుమాళ్ల సతీష్, విజయ్, ఆంజనేయులు, సురేష్ గౌడ్, మండలి యాదగిరి, రమేష్, పర్వేజ్, పులి బిక్షపతి, పసుల బాలరాజ్, కుమ్మరి పర్శరాములు, బాలయ్య గౌడ్, అశ్రర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఇలాంటి బాధ్యతాయుతమైన చర్యలు మరింత మంది ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలవాలని కాలనీవాసులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉత్తమ ఇంఫ్యాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్లుగా కడుపు మల్లయ్య, ఎండీ రియాజుద్దీన్ ఎంపిక

- **వ్యక్తిత్వ వికాసంలో ప్రతిభ చాటిన కేశంపేట యువత**
- **ఇంఫ్యాక్ట్ చైర్మన్ గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా ఘన సత్కారం**

**షాద్నగర్, డిసెంబర్ 21 (జర్నలిస్ట్ డైరీ) :**

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామానికి చెందిన కడుపు మల్లయ్య, ఎండీ రియాజుద్దీన్ ఉత్తమ ప్రతిభ కనబర్చి ఇంఫ్యాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్లుగా ఎంపికయ్యారు. సికింద్రాబాద్‌లో ఇంఫ్యాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమంలో (స్టేజ్‌పై నిలబడి ప్రసంగం చేసే నైపుణ్యం) వారు విశేష ప్రతిభ చూపారు. ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి శిక్షణ పొందిన 22 మంది అభ్యర్థులు హాజరుకాగా, అందులో తెలంగాణ రాష్ట్రం నుంచి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిగా కడుపు మల్లయ్య, ఎండీ రియాజుద్దీన్‌లను ఇంఫ్యాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్లుగా ఎంపిక చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. వారి ప్రసంగ నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసంలో చూపిన నిబద్ధతను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఇంఫ్యాక్ట్ ఇంటర్నేషనల్ చైర్మన్ గంప నాగేశ్వరరావు, రాజ్ కుమార్ చేతుల మీదుగా ఇరువురిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంఫ్యాక్ట్ ఇంటర్నేషనల్ ఆది గ్రూప్ ఆదినారాయణ రెడ్డి, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కేశంపేట మండల యువత జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.



## డాక్టర్ నీరజ ఫెర్టిలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, డిసెంబర్, 21 (జర్నలిస్ట్ డైరీ) :**

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ శ్రీరామ్ నగర్ బి బ్లాక్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ నీరజ ఫెర్టిలిటీ హాస్పిటల్ ను శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ కలిసి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నీరజ,కిరణ్, నాయకులు చాంద్ పాషా, అనిల్ యాదవ్, మల్లేష్ యాదవ్ ,మల్లేష్ గౌడ్, పవన్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి బాధ్యతలు చేపడుతున్న సర్పంచులకు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు

- **గ్రామాల ప్రగతిలో ప్రధాన పాత్ర సర్పంచులదే**
- **మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, డిసెంబర్ 21 (జర్నలిస్ట్ డైరీ) :**

నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో నూతనంగా సర్పంచ్, వార్డు సభ్యులుగా పదవి బాధ్యతలు స్వీకరించబోతున్న గ్రామాల సర్పంచులకు, ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం గ్రామపంచాయతీలోని గ్రామ సచివాలయ కార్యాలయాల్లో నూతన సర్పంచులుగా పదవి స్వీకరణ ప్రమాణోత్సవ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. గ్రామాల అభివృద్ధిలో ప్రధానపాత్ర గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులదేనని, ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులను సత్వరంగా సమకూర్చాలని ఈ సందర్భంగా సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎంతో నమ్మకంగా సర్పంచులుగా, వార్డు సభ్యులుగా ఎన్నుకున్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయొద్దని కోరారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నానని, రానున్న రోజుల్లో మంచి జరగాలని భగవంతుని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.





## మాజీ సీఎం జగన్‌కు బర్త్ డే విషెస్ చెప్పిన పవన్ కల్యాణ్.. "ఎక్స్"లో కీలక పోస్ట్

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్ట్ చేశారు. "వైఎస్ జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు. ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం, సుఖసంతోషాలు కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను" అని పవన్ కల్యాణ్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

కాగా.. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలకు సర్వం సిద్ధమైంది. డిసెంబర్ 21, 1972లో జన్మించిన జగన్ పుట్టినరోజును ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు వైసీపీ శ్రేణులు సమాయత్తమయ్యాయి. ఇప్పటికే గ్రామాల నుంచి నగరాల వరకు ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాటు చేసి సంబరాలకు రంగం సిద్ధం చేశారు. కేక్ కటింగ్‌లతో అడ్వాన్స్ బర్త్‌డే శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా మాత్రమే కాకుండా విదేశాల్లో ఉన్న వైసీపీ కార్యకర్తలు, అభిమానులు, మద్దతుదారులు కూడా జగన్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా రీల్స్, వీడియోలు, పాటలు, డైలాగ్స్‌తో వైసీపీ శ్రేణులు హడావుడి చేస్తున్నారు. డిసెంబర్ నెల ప్రారంభం నుంచే రోజూ అడ్వాన్స్ బర్త్‌డే విషెస్ వెల్లువెత్తుతున్నాయి. పార్టీ అధ్యక్షుడి పుట్టినరోజు కావడంతో వైసీపీ సోషల్ మీడియా మరింత యాక్టివ్‌గా మారింది.



## పల్స్ పోలియో కార్యక్రమంతో పోలియో రహిత సమాజం సాధ్యం

- **ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట, డిసెంబర్ 21 (జర్నలిస్ట్ డైరీ) :**

పోలియో రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపట్టిందని, ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట మండలం రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పూజ, డాక్టర్ మురళి ఆధ్వర్యంలో జగ్గంపేట పంచాయితీ కార్యాలయం వద్ద నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అలాగే జగ్గంపేట మండలం రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పూజ మాట్లాడుతూ.. డిసెంబర్ 21 తేదీన చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా పోలియోను పూర్తిగా నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అన్ని కేంద్రాల్లో పోలియో చుక్కలు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆమె కోరారు. పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడపా భారత్, ఎస్‌వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పిల్లా చంటిబాబు, పాండ్రంగి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, పీలా మహేష్, బో దిరెడ్ల సుబ్బారావు, వేములకొండ జోగారావు, ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ, కూటమి నాయకులు, ఏఎన్ఎంలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లవరం అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు జ్యోతుల రామస్వామి

**గోకవరం, డిసెంబర్ 21 (జర్నలిస్ట్ డైరీ) :**

గోకవరం మండలం మల్లవరం గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో బాధితులైన కుటుంబాలను వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు జ్యోతుల రామస్వామి పరామర్శించారు. మల్లవరం గ్రామానికి చెందిన ముమ్మన గంగరాజు, ముమ్మన పెద్దకాపు, యల్లంశెట్టి వీర్రాజు, యల్లంశెట్టి వెంకటరమణ, కర్ణం నూకరత్నం అనే ఐదు కుటుంబాలకు చెందిన రెండు తాటాకుల ఇళ్లు అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమై, వారు పూర్తిగా నిరాశ్రయులయ్యారు. ఈ ఘటనలో సుమారు రూ.15 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మహిళలు జీవనోపాధికి ఉపయోగించే కుట్టు మిషన్లు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు జ్యోతుల రామస్వామి ఘటనాస్థలికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బాధిత ఐదు కుటుంబాలకు ఐదు బస్తాల (25 కిలోల) బియ్యం, కూరగాయలు అందించడంతో పాటు, మూడు కుటుంబాలకు గ్యాస్ స్టౌవ్ కిట్లు, ఇద్దరు మహిళలకు రెండు కుట్టు మిషన్లు, అలాగే 10 దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకులు, గోకవరం వైస్ ఎంపీపీ గోకాడ చిట్టిబాబు, పైలా కళ్యాణ్, అల్లం వెంకన్న, గోరుముచ్చు చిట్టిబాబు, అప్పికొండ రమణ, గంధం నగేష్‌తో పాటు పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వారి సహకారంతోనే 29 ఏళ్లుగా ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలు చేపడుతున్నాం: నారా భువనేశ్వరి

- **అల్లూరి జిల్లా రంపచోడవరం యూత్ సెంటర్లో ఉచిత మెగా వైద్య శిబిరం**
- **ప్రారంభించిన నారా భువనేశ్వరి**
- **ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు సేవలు అందిస్తున్నామని వెల్లడి**

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో 29 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో పేద ప్రజలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్ అండ్ జీఎస్ఆర్ హాస్పిటల్స్ సహకారంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం యూత్ సెంటర్లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు.

ముందుగా సీతపల్లిలో శ్రీగడి బాపనమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి రంపచోడవరం చేరుకున్న భువనేశ్వరికి కొమ్ము నృత్యంతో ఆదివాసీలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే శిరీషా దేవితో కలిసి ప్రారంభించారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన వారి వద్దకెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**కార్పొరేట్ ఆసుపత్రులకు సిఫారసు చేస్తాం**

ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు చేయూత అందిస్తున్నామని నారా భువనేశ్వరి అన్నారు. "అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు ట్రస్ట్ ప్రారంభించారు. ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించాలని ట్రస్టును ఏర్పాటు చేశారు. చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా నేను కూడా ట్రస్టీగా ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తున్నాను. గిరిజన ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య సమస్యలు పరిష్కరించేందుకు రంపచోడవరంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశాం. ఈ మహత్తర కార్యక్రమంలో అనేక మంది డాక్టర్లు ముందుకొచ్చి తమవంతు సహకారం అందిస్తున్నారు" అని భువనేశ్వరి అన్నారు.

**ప్రజలు, దాతల సహకారంతో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు విజయవంతం**

ట్రస్ట్ ఏర్పాటు చేశాక రెండు తెలుగు రాష్ట్రాల్లో 16,365 హెల్త్ క్యాంపులు నిర్వహించి 22.64 లక్షల మంది వైద్య సేవలు అందించామని భువనేశ్వరి అన్నారు. వైద్య పరీక్షల అనంతరం రూ.22.97 కోట్ల విలువైన మందులను బాధితులకు పంపిణీ చేశామన్నారు.

"మారుమూల ప్రాంతాల్లో కూడా సేవలు అందించాలని 2,083 మొబైల్ క్యాంపులు ద్వారా వైద్య సేవలు అందించాం. అలాగే ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనాథ పిల్లలను కూడా చదివిస్తున్నాం. పేదపిల్లలకు రూ.3.5 కోట్లు స్కాలర్ షిప్‌లతో పాటు మరో 4,297 మంది కాలేజీ విద్యార్థులకు రూ.2.70 కోట్లు ఆర్థిక సాయం అందించాం. వైజాగ్, హైదరాబాద్, తిరుపతి, రాజమండ్రిలో 4 బ్లడ్ బ్యాంకులు ద్వారా 5 లక్షల యూనిట్లు సేకరించి 9.18 లక్షల మందికి రక్తం అందించాము. దాతలు మాపై ఉంచిన నమ్మకమే మా బలం" అని భువనేశ్వరి తెలిపారు.

**ఆదివాసీలకు ఎన్టీఆర్ బతుకుదెరువు చూపించారు : ఎమ్మెల్యే శిరీషాదేవి**

వెనకబడ్డ తమ ప్రాంతంలో ఇన్ని రకాల ఉచిత సేవలు అందించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి

అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సికెల్ సెల్ వ్యాధి ఎక్కువగా ఉందని, ఈ వ్యాధికి రక్తం ఎక్కిస్తూనే ఉండాలని తెలిపారు. ఈ నేపథ్యంలో రంపచోడవరంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని భువనేశ్వరిని కోరగానే సానుకూలంగా స్పందించారని తెలిపారు.

"ఎన్టీఆర్ ఒకప్పుడు ఈ ప్రాంతంలోనే బస చేశారు. గిరిజనుల జీవన పరిస్థితులు చూసి జీడి మామిడి మొక్కలు అందించి ప్రోత్సహించారు. అరకులో కాఫీ పంటలు ఎలాగో ఇక్కడ జీడి ఫేమస్. ఉండటానికి ఇళ్లు, తినడానికి తండి, కట్టుకోవడానికి బట్ట అందించారు. కిలో బియ్యం రెండు రూపాయలకు పేదలను దృష్టిలో పెట్టుకుని చేసిన కార్యక్రమమే. ఆదివాసీలకు ఎన్టీఆర్ బతుకుదెరువు చూపించారు" అని ఎమ్మెల్యే మిరియాల శిరీషా అన్నారు.

**మెగా వైద్య శిబిరంలో ఉచితంగా 12 రకాల వైద్య సేవలు**

వైద్య శిబిరంలో 12 రకాల ఉచిత సేవలను అందించారు. జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఫ్రాలజీ, ఆర్థోపెడిక్స్, యూరాలజీ, ఆంకాలజీ డెర్మటాలజీ, పల్మనాలజీ, కంటి, దంత చికిత్సలు, మహిళా, పిల్లల వైద్యం వంటి 12 రకాల సేవలను భువనేశ్వరి ప్రారంభించారు. జీఎస్ఆర్ న్యూరో ఆసుపత్రి డాక్టర్ల ద్వారా న్యూరాలజీ, మెదడు, వెన్నుపూస, నరాల సేవలను కూడా ప్రారంభించారు. న్యూట్రిఫిల్ ద్వారా జీవన శైలి, హైజీన్, మధుమహం, రక్తపోటు, పోషకాహార మార్గదర్శకాలు, పిల్లల వృద్ధి, బరువు, పోషకాహారం పరీక్ష వంటి వాటిపై నిపుణులైన డాక్టర్లు ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ శిబిరానికి పెద్ద ఎత్తున స్థానికులు తరలివచ్చారు.





### గాదె ఇన్నయ్యకు 14 రోజుల రిమాండ్..

# చంచల్‌గూడ జైలుకు తరలింపు

- **మావోయిస్టులకు మద్దతిచ్చారన్న ఆరోపణలతో గాదె ఇన్నయ్య అరెస్ట్**
- **జనగామ జిల్లాలోని అనాథాశ్రమంలో అదుపులోకి తీసుకున్న ఎన్ఐఏ**
- **మావోయిస్టు నేత వికల్ప్ అంత్యక్రియల్లో రెచ్చగొట్టే ప్రసంగం చేశారని అభియోగం**
- **ఉపా, భారతీయ న్యాయ సంహిత సెక్షన్ల కింద కేసు నమోదు**
- **ఎన్ఐఏ కోర్టులో హాజరుపరచగా 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ**



మావోయిస్టులకు మద్దతుగా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై ప్రముఖ సామాజిక కార్యకర్త గాదె ఇన్నయ్యను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు అరెస్ట్ చేశారు. తెలంగాణలోని జనగామ జిల్లాలో ఆదివారం ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం హైదరాబాద్‌లోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆయన్ను చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించారు.

జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలంలో గాదె ఇన్నయ్య నిర్వహిస్తున్న అనాథాశ్రమానికి ఆదివారం ఉదయం చేరుకున్న ఎన్ఐఏ బృందాలు, ఆయన్ను గంటకు పైగా ప్రశ్నించి అదుపులోకి తీసుకున్నాయి. ఇటీవల మరణించిన మావోయిస్టు అగ్రనేత కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ వికల్ప్ అంత్యక్రియల సందర్భంగా ఇన్నయ్య మావోయిస్టు ఉద్యమానికి మద్దతుగా రెచ్చగొట్టే ప్రసంగం చేశారని ఎన్ఐఏ ఆరోపించింది.

నిషేధిత సీపీఐ (మావోయిస్ట్) సంస్థకు మద్దతు కల్పించడం, వారి కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో ఉండటం, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ప్రజలను పురిగొల్పడం వంటి అభియోగాలపై ఇన్నయ్యపై కేసు నమోదు చేశారు. ఆయనపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నివారణ చట్టం (ఉపా)లోని సెక్షన్లు 13, 29తో పాటు భారతీయ న్యాయ సంహిత (BNS)లోని సెక్షన్ 152 కింద కేసులు నమోదు చేసినట్లు ఎన్ఐఏ అధికారులు వెల్లడించారు. ఇన్నయ్యపై ఉపా కింద కేసు నమోదు కావడం ఇది మొదటిసారి కాదు. 'భారత్ బచావో' అనే సంస్థలో నాయకుడిగా ఉన్న ఆయనపై 2023లో కూడా ఇలాంటి కేసే నమోదైంది. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ చంద్రన్నకు నిధులు చేరవేస్తున్నారన్న ఆరోపణలతో అప్పట్లో కేసు నమోదు చేశారు. ఆ కేసులో ఖమ్మంకు చెందిన వైద్యుడు డాక్టర్ ఎం.ఎఫ్. గోపీనాథ్‌తో పాటు మరికొందరి పేర్లను చేర్చారు. గతంలో నక్సలైట్‌గా ఉండి, ఆ తర్వాత సామాజిక కార్యకర్తగా మారిన ఇన్నయ్య, ప్రభుత్వ విధానాలను, ముఖ్యంగా మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లను తీవ్రంగా విమర్శిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఎన్ఐఏ నిఘాలో ఉన్నట్లు తెలుస్తోంది. తాజా అరెస్టుతో మావోయిస్టు సానుభూతిపరులు, అర్బన్ నక్సలైట్లపై ఎన్ఐఏ తన దృష్టిని మరింత కేంద్రీకరించినట్లు స్పష్టమవుతోంది.



## కాంగ్రెస్ లో చేరిన రామకృష్ణాపూర్ సర్పంచ్..

- **తాజా చేరికతో 44 కి పెరిగిన సర్పంచుల సంఖ్య...**
- **గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..**

**వీణవంక, డిసెంబర్ 21 (జర్నలిస్ట్ డైరీ) :**

ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటగా తాజాగా వీణవంక మండల పరిధిలోని రామకృష్ణాపూర్ గ్రామ సర్పంచ్ దూడపాక శ్రీవేణిరాజు చేరికతో మరింత బలపడింది. ఈ మేరకు ఆదివారం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్. గడిచిన రెండు సంవత్సరాలుగా హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలో ఏ ఎన్నిక వచ్చినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నిండు మనస్సుతో ఆశీర్వదిస్తున్నారని, ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఉందని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై పరిష్కారం చూపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఓటమిని అంగీకరించని వ్యక్తి వాజ్ పేయ్..

- **కాలం రాసిన గీతను చెరిపేసి కొత్త చరిత్ర రాస్తానని చెప్పి రాశారు**
- **2047 నాటికి మొదటి స్థానానికి దేశం వచ్చే దిశగా మోడీ పాలన**

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**



అటల్ మోడీ సుపరిపాలన యాత్ర రాజమహేంద్రవరానికి చేరుకుంది. ఈ యాత్ర సభలో ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ.. అటల్ జి ఒక స్ఫూర్తి దాత అభివృద్ధి ప్రధాత అని, అసమాన్య నాయకుడు అని కొనియాడారు. 6 సంవత్సరాలు ప్రతి పక్షంలో ఉన్నారని తెలిపారు. సమాజంలో ఉన్న ప్రజల కష్టాలని కవితా రుపంలో అద్భుతంగా పార్లమెంట్ లో కనబరిచారన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేలా తనదైన శైలిలో మాట్లాడేవారు. ఆరోజు వేసిన పునాదుల కారణంగా 21 రాష్ట్రాల్లో యన్డీఏ నేడు అధికారంలో ఉందని తెలిపారు.

కనెక్టవిటీ రెవెల్యూషన్ ని తీసుకొచ్చారు.. ఐటీ, టెలికం, జాతీయ రహదారులు కనెక్టివిటీతో పాటు, పొలిటికల్ కనెక్టివిటీ కూడా ఆయన ప్రారంభించారన్నారు. ఓటమిని అంగీకరించని వ్యక్తి వాజ్‌పేయ్ అని వెల్లడించారు. కాలం రాసిన గీతను చెరిపేసి కొత్త చరిత్ర రాస్తానని చెప్పి రాశారన్నారు. దేశ ప్రజలకి, దేశ రైతంగానికి ఎంతో మేలు చేసిన గొప్ప వ్యక్తి అటల్ జి అని కితాబిచ్చారు. ఆల్ ఇండియా మెడికల్ సైన్స్ కళాశాలలని 7రాష్ట్రాలలో నిర్మించేలా చేశారు. దేశమంతా రహదారులు నిర్మిస్తే నేడు మరింత విస్తరించేలా వాటిని మోడీ నిర్మాణాలు చేపట్టారని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

మెట్రో స్థాయి నుంచి వందే భారత్ వరకు అభివృద్ధి చెందింది.. కేంద్రం నుంచి సంపూర్ణ సహకారంతో నేడు ఆంధ్రప్రదేశ్ లో మెట్రో రైలు నిర్మాణం జరగబోతుందని తెలిపారు. టెలికామ్ సంస్కరణలు, డిజిటల్ రెవెల్యూషన్ తీసుకొచ్చారని తెలిపారు. వందేభారత్ నుంచి బుల్లెట్ ట్రైన్లను మోడీ నడుపుతున్నారని అన్నారు. విద్యా వ్యవస్థలో వాజ్ పేయ్ మార్పులు తెస్తే.. మోడీ.. అనేక యూనివర్సీలను తెచ్చారని ప్రశంసించారు. వాజ్ పేయ్ జాతీయ రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుడితే.. నేడు మోడీ ఎక్స్ ప్రెస్ రోడ్లు నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. నిర్మాణాత్మక చర్యల కారణంగా దేశం ఆర్థికాభివృద్ధిలో నాలుగో స్థానికి తెచ్చారని వెల్లడించారు.

2047 నాటికి మొదటి స్థానానికి దేశం వచ్చే దిశగా మోడీ పాలన సాగుతుందన్నారు. 2014 లో చంద్రబాబు మోడీ సారధ్యంలో ఏపీ అభివృద్ధి చెందిందన్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం రాక్షస పాలనతో రాష్ట్రం వెనక్కి వెళ్లిందని మండిపడ్డారు. మళ్లీ కూటమి పాలనలో మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతోందని తెలిపారు. విశాఖ, కోస్తా, రాయలసీమల్లో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. క్వాంటమ్ కంప్యూటర్, అమరావతి, పోలవరం, కృష్ణపట్నం, ఇలా ఎన్నో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

విధ్వంసకర పాలన తర్వాత ఆర్థికంగా చితికిపోయిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెడుతున్నారని అన్నారు. సామాజిక పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం కింద ఉచిత సిలిండర్లు, స్త్రీ శక్తి పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం కారణంగా నేడు మహిళలు తమ పనులు తామే చేసుకుంటున్నారని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు.



# స్పైసీ ఇడ్లీ.. పిల్లలకు తెగ నచ్చేస్తాయి..

ఇడ్లీ.. పిల్లలకు అస్సలు నచ్చని ఆహారంలో టాప్‌లో ఉంటుంది. తినే వాళ్లూ కూడా రోజూ వీటినే పెడితే.. ఎప్పుడూ ఇవే చప్పటి ఇడ్లీలు తినాలా..? అని విసుక్కుంటారు. తినడానికి అయిష్టత ప్రదర్శిస్తారు. అంతేకాకుండా రుచికరంగా ఏమైనా చేసి పెట్టచ్చు కదమ్మా.. అని అడుగుతారు. పిల్లలు ఇలా తరచూ అడుగుతున్నారా? అయితే ఈ స్పైసీ ఇడ్లీ రెసిపీ మీకోసమే. మీరు ఎప్పుడూ చేసే మామూలు ఇడ్లీలతోనే ఇంట్లో వాళ్లకీ నచ్చేలా కొత్తగా ఒక పదార్థాన్ని తయారు చేయచ్చు. ముఖ్యంగా పిల్లలు ఇష్టంగా తినేలా స్పైసీగా, ఈజీగా చేసి పెట్టచ్చు. ఉదయాన్నే ఇడ్లీలు తినడం నచ్చకపోయినా, సాయంత్రానికి ఇడ్లీలు మిగిలిపోయినా ఇలా స్పైసీ తవా ఇడ్లీలను తయారు చేసి పెట్టండి.ఈ రెసిపీ అందరికీ కచ్చితంగా నచ్చుతుంది. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌గా, సాయంత్రం స్నాక్స్‌గా ఉపయోగపడే స్పైసీ తవా ఇడ్లీని ఎలా తయారు చేయాలో చూసేద్దాం రండి..

## కావాల్సినవి..

శనగపప్పు రెండు టేబుల్ స్పూన్లు
మినపపప్పు రెండు టేబుల్ స్పూన్లు
ఎండు కొబ్బరి ముక్కలు రెండు టేబుల్ స్పూన్లు
బియ్యం ఒక టేబుల్ స్పూన్
నువ్వులు ఒక టేబుల్ స్పూన్
మిరియాలు
ఎండు మిర్చీ 5 లేదా 6
పుట్నాలు
చింతపండు
ఇడ్లీలు
బటర్ లేదా నెయ్యి లేదా నూనె రెండు టేబుల్ స్పూన్లు
ఆవాలు 1/2 టీస్పూన్
జీలకర్ర 1/2 టీస్పూన్
కరివేపాకు తాళింపుకు సరిపడా
తరిగిన ఉల్లిపాయ ఒకటి
తరిగిన టమాటా ఒకటి
తరిగిన పచ్చిమిరపకాయలు రెండు
పసుపు 1/2 టీస్పూన్
కారం పొడి 1/2 టీస్పూన్
ఉప్పు రుచికి తగినంత
తరిగిన కొత్తిమీర

## తయారీ విధానం..

ముందుగా మనం రోజూ చేసుకున్నట్లే ఇడ్లీలను చేసి పక్కక్కు పెట్టుకోవాలి.

తరువాత శనగపప్పు, మినపపప్పు,పుట్నాలు ఎండు కొబ్బరి ముక్కలు, బియ్యం, నువ్వులు, ఎండిమిర్చీలు, మిరియాలు అన్నింటినీ ఒకదాని తర్వాత ఒకటి తీసుకుని వేయించాలి.

ఈ మసాలా దినుసులన్నీ చల్లారిన తర్వాత ఒక మిక్సీ జార్ లోకి తీసుకుని దాంట్లో చింతపండు వేసి మెత్తటి పౌడర్ లాగా చేసి పక్కక్కు పెట్టేయండి.

ఇప్పుడు మనం తయారు చేసుకున్న ఇడ్లీలను ముక్కలుగా కట్ చేసుకోవాలి. వీటిని పిల్లలకు నచ్చే విధంగా రకరకాల షేపుల్లో కట్ చేసుకోవచ్చు. ఇలా చేయడం వల్ల పిల్లలు మరింత ఇష్టంగా తింటారు.

తరువాత ఒక ఫ్రైయింగ్ ప్యాన్ తీసకుని దాంట్లో రెండు టేబుల్ స్పూన్ల బటర్ లేదా నెయ్యి వేయాలి. ఇవి రెండూ లేకపోతే నూనె పోయండి.

నూనె వేడెక్కిన తర్వాత దాంట్లో ముక్కలుగా చేసుకున్న ఇడ్లీలను వేసి వేయించాలి. ఇడ్లీలు కాస్త క్రిస్పీగా, రంగు మారేంత వరకూ వేయించి పక్కక్కు పెట్టుకోవాలి.

తరువాత అదే ఫ్రైయింగ్ ప్యాన్లో ఒక టేబుల్ స్పూన్ నూనె లేదా నెయ్యి వేయాలి.

నెయ్యి వేడిక్కిన తర్వాత అందులో జీలకర్ర, ఆవాలు, కరివేపాకు వేసి వేయించాలి.

తరువాత దాంట్లోనే తరిగిన ఉల్లిపాయలు వేయాలి.

ఉల్లిపాయలు గోధుమ రంగులోకి మారేంతవరకూ వేయించుకున్న తర్వాత దాంట్లో పచ్చిమిర్చి వేసి వేయించాలి.

పచ్చిమిర్చి కూడా చక్కగా వేగిన తర్వాత దాంట్లో సన్నగా తరిగి పెట్టుకున్న టమాటాలు వేసి వేయించాలి.

టామాటాలను పూర్తిగా వేయించుకున్న తర్వాత దాంట్లో మనం మనం ముందుగా తయారు చేసుకున్న మసాలా పొడి, ఉప్పు వేసి బాగా కలపాలి.

వీటిని పచ్చి వాసన పోయేంత వరకూ వేయించిన తర్వాత ముక్కలుగా చేసి పక్కక్కు పెట్టుకున్న ఇడ్లీలను దీంట్లో వేయాలి.

మనం వేసుకున్న మసాలాలు అన్నీ ఇడ్లీలకు పట్టేంత వరకూ వాటిని ఫ్రై చేయాలి.

ఇడ్డీలు వేగిన తర్వాత రుచి చూసి ఉప్పు కారం తగ్గితే మరింత వేసుకువాలి. మిగిలిపోయిన ఇడ్లీలు అయితే పుల్లగా ఉంటాయి కనుక కాస్త ఎక్కువ మసాలాలు అసవరం అవుతాయని గుర్తుంచుకోండి.

ఇడ్లీలు చక్కగా వేగిన తర్వాత తరిగి పెట్టుకున్న కొత్తిమీరను వేసి స్టవ్ ఆఫ్ చేసేయండి.

అంతే స్పైసీగా ఉండే తవా ఇడ్లీ తయారయినట్లే. వేడి వేడిగా సర్వ్ చేసి తినేయచ్చు. పిల్లలకు బాక్సుల్లోకి కూడా పెట్టేయచ్చు.





# నోరు ఆరోగ్యంగా ఉండాలంటే.. ఇలా చేయండి


నోరు ఆరోగ్యంగా ఉటే మొత్తం ఆరోగ్యం, శ్రేయస్సుకు కృషి చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. పొద్దున్నే లేచి బ్రష్ చేసుకున్న అనంతరం మౌత్‌వాష్‌తో నోరు పుక్కిలిస్తుంటారు. దంతాలు-చిగుళ్ల ఆరోగ్యానికి, నోటి దుర్వాసనను దూరం చేయడానికి ఈ ప్రక్రియ బాగా తోడ్పడుతుందంటున్నారు. నిపుణులు. సాధారణంగా మార్కెట్లో దొరికే మౌత్‌వాష్‌లలో ఉండే రసాయనాల గాఢత నోటి ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంటుంది. అందుకే మన వంటింట్లోనే దొరికే కొన్ని రకాల నూనెలతో నోటిని పుక్కిలించడం వల్ల నోరు శుభ్రపడడమే కాకుండా ఇతర ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.



**ఆయిల్ పుల్లింగ్ ప్రక్రియతో ప్రయోజనాలు :** మన నోటిలో వందల కొద్ది సూక్ష్మక్రిములు ఉంటాయి. అందులో కొన్ని హానికరమైనవి ఉంటాయి. ఆ సూక్ష్మక్రిములు పంటి నొప్పి, చిగుళ్లకు సంబంధించిన వ్యాధులతో పాటుగా నోటి దుర్వాసనకు కారణమవుతాయని నిపుణులు చెబుతున్నారు. అయితే ఆయిల్ పుల్లింగ్ ప్రక్రియ ఇలాంటి బ్యాక్టీరియాను తొలగించగలదని తాజాగా నిర్వహించిన కొన్ని అధ్యయనాల్లో వెల్లడైంది. నోటిని మంచిగా శుభ్రపరచుకోకపోవడంతో నోటి ఇన్ఫెక్షన్లు, చిగుళ్లలో సమస్యల వల్ల నోటి దుర్వాసన రావడం కామన్ అని నిపుణులు చెబుతున్నారు. అయితే, ఈ సమస్య నుంచి బయటపడటానికి మార్కెట్‌లో దొరికే మౌత్‌వాష్‌ల కంటే మన వంటింట్లో లభించే నూనెలే సమర్థంగా పనిచేస్తున్నట్లు మరో పరిశోధనలో వెల్లడైంది.

**ప్రతిరోజు ఆయిల్ పుల్లింగ్ :** చక్కెరకు సంబంధించిన ఆహార పదార్థాలు అధికంగా తీసుకోవడం, దంతాల మధ్య చిక్కుకున్న పదార్థాల అవశేషాలను తొలగించుకోకపోవడం వల్ల పళ్లు పుచ్చిపోవడం మనం గమనిస్తూనే ఉంటాం. ఇలాంటి సమస్య నుంచి విముక్తి లభించడానికి నిపుణులు సూచించే అద్భుతమైన చిట్కా ఆయిల్ పుల్లింగ్. ప్రతి రోజూ ఉదయాన్నే బ్రష్ చేసుకున్న తర్వాత ఆయిల్ పుల్లింగ్ చేయడం ద్వారా రంధ్రాలకు కారణమయ్యే బ్యాక్టీరియా నశిస్తుందని నిపుణులు చెబుతున్నారు. కొంతమందిలో చిగుళ్లలో వాపు, రక్తస్రావం లాంటి సమస్యలు తలెత్తుతాయి. అలాంటి వారు ఆయిల్ పుల్లింగ్‌తో ఉపశమనం పొందచ్చంటున్నారు నిపుణులు. దంతాల మీద పేరుకున్న పాచి, పసుపుదనాన్ని తొలగించడంతో పాటుగా పళ్లను మెరిపించడానికి ఈ పద్ధతి చక్కగా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. ఆయిల్ పుల్లింగ్ ప్రక్రియ వల్ల దవడ, మెడ కండరాలకు చక్కటి వ్యాయామం అందుతుందంటున్నారు. తద్వారా ఆయా భాగాల్లో ఏదైనా నొప్పి ఉంటే తగ్గిపోతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఆయిల్ పుల్లింగ్‌కు ఆలివ్, కొబ్బరి, నువ్వుల నూనెలు ఉత్తమ ఎంపిక. వీటిలో ఏదో ఒక దాన్ని ఎంచుకొని టేబుల్‌స్పూన్ నూనెను నోట్లోకి తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.ఆపై ఇరవై నిమిషాల పాటుగా మీరు తీసుకున్న నూనె నోట్లోని అన్ని మూలలకు వెళ్లేలా పుక్కిలిస్తూ ఉండాలి. ఈ క్రమంలో దీన్ని మింగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలి. పని పూర్తయ్యాక ఆ నూనెను ఉమ్మివేయాలి.

ఇక ఈ ప్రక్రియ ముగిసిన తరువాత ఏదైనా తినేముందు లేదా తాగే ముందు నోటిని శుభ్రపరచుకోవాలని, ఆ తర్వాతే ఆహారం తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. అలాగే ఆహారం తీసుకున్న తర్వాత సైతం నోటిని శుభ్రపరచుకోవాలని సూచిస్తున్నారు.



# ఒత్తిడిని తగ్గించుకోవచ్చా..

మనస్సు ప్రశాంతంగా ఉండాలంటే ఏం చేయాలి? ఈ ప్రశ్నల గురించి అందరూ ఏదో ఒక సమయంలో ఆలోచిస్తారు. ఆరోగ్యకరమైన ఆహారమే వీటన్నింటికీ సరైన సమాధానమని తాజా సర్వేలో తేలింది.మానసిక ఆరోగ్యం కోసం క్లినికల్ ట్రైల్స్‌కి వచ్చిన డేటా ఆధారంగా కొంత మంది ఈ విషయంపై పరిశోధనలు చేశారు. సంతులిత ఆహారం తీసుకుంటే మానసిక ఆరోగ్యంతో పాటు ఒత్తిడి కూడా నియంత్రించుకోవచ్చని తేలింది. ఈ నివేదిక సైకోమెడిక్ మెడిసిన్‌లో ప్రచురితమైంది. ఆరోగ్యకర డైట్ మనుషుల మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. ఉత్సుకతపై ఎలాంటి ప్రభావం చూపించదు. నిర్ధిష్టమైన డైట్ తీసుకునే వాళ్లకి ఉపయోగపడుతుంది. అనవసరమైన ఆహారం తీసుకోవాల్సిన పనిలేదు. బరువు తగ్గడం, కొవ్వు నియంత్రణ, పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడం లాంటి చర్యలతోనూ మానసిక ఆరోగ్యం కుదుటపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్ ఫుడ్స్‌కి బదులు పీచుపదార్థాలు ఎక్కువగా ఉండే కూరగాయలు తీసుకుంటే ఫలితం త్వరగా వస్తుందని ఫిర్త వెల్లడించారు








# ‘వారణాసి’ బడ్జెట్‌పై నోరు విప్పిన ప్రియాంక.. ఒక్కసారిగా హీటెక్కిన సోషల్ మీడియా!

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న గ్లోబల్ అడ్వెంచర్ మూవీ ‘వారణాసి’ . పాన్ వరల్డ్ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా ‘మందాకిని’ అనే పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తుండగా.. మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ సినిమా కోసం ఆఫ్రికా, యూరప్ అడవుల్లో భారీ షెడ్యూల్స్ ప్లాన్ చేశారు. హాలీవుడ్ రేంజ్ యాక్షన్ సీక్వెన్స్‌లతో రాబోతున్న ఈ సినిమా కోసం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు కళ్ళల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. దీంతో ఈ మూవీ గురించి ఏ చిన్న వార్త వచ్చిన సరే నిమిషాలో వైరల్ అవుతుంది.. ఇందులో భాగంగా తాజాగా బాలీవుడ్ బ్యూటీ ప్రియాంక చోప్రా ఈ చిత్రం బడ్జెట్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో మంటలు రేపుతున్నాయి.

ఇటీవల బాలీవుడ్ లో ఓ షోలో పాల్గొన్న ప్రియాంకను, హోస్ట్ కపిల్ శర్మ ఈ సినిమా బడ్జెట్ గురించి ప్రశ్నిస్తూ.. “ఈ సినిమాకు రూ.1300 కోట్ల బడ్జెట్ అంట కదా, నిజమేనా?” అని అడిగారు. దీనికి ప్రియాంక తనదైన శైలిలో స్పందిస్తూ.. “నిజంగానే 1300 కోట్లా? ఒకవేళ అదే నిజమైతే, అందులో సగం డబ్బు నా అకౌంట్‌లోకి వచ్చిందేమో నా మేనేజర్‌ని అడగాలి.. ఇలాంటి ప్రశ్నలు నన్ను కాదు, జక్కన్నను అడగాలి” అంటూ చమత్కారంగా కౌంటర్ ఇచ్చింది. ఈ వ్యాఖ్యలతో సినిమా బడ్జెట్ ఎంతనేది ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది.

# సమయం ఆసన్నమైందా?

అల్లు అర్జున్ సినిమాల చుట్టూ ప్రస్తుతం చర్చ నడుస్తోంది. సెట్స్‌పై ఉన్న సినిమా గురించి కొంచెమైతే, ఆయన చేయనున్న కొత్త సినిమాల గురించి మరికొంచెం ఆసక్తికరంగా మాట్లాడుకుంటున్నాయి పరిశ్రమ వర్గాలు. అట్లీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న అల్లు అర్జున్, ఆ తర్వాత చేయనున్న సినిమాపై ఇంకా స్పష్టత రాలేదు. పలువురు దర్శకుల పేర్లు వినిపించినా, ఆయన ఎవరితో జట్టు కడతారనేది మాత్రం ఇంకా తేలలేదు. అయితే కొత్త సినిమాపై నిర్ణయం తీసుకొనే సమయం మాత్రం దగ్గరికొచ్చిందని, కొత్త ఏడాది ఆరంభంలోనే ఆ సినిమాని ప్రకటించే అవకాశాలున్నట్టు సమాచారం. అట్లీ దర్శకత్వంలో ప్రస్తుతం చేస్తున్న సినిమా వచ్చే ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

దాంతో అల్లు అర్జున్ ఈమధ్యే పలువురు దర్శకులతో కథాచర్చలు సాగించినట్టు తెలుస్తోంది. తెలుగు, తమిళ, మలయాళ... ఇలా మూడు భాషలకు చెందిన దర్శకుల పేర్లు వినిపిస్తున్నాయి. మరి బన్నీ నిర్ణయం ఏమిటనేది త్వరలోనే తెలుస్తుంది. ఇలా ఈ చర్చంతా ఒకెత్తైతే, అల్లు అర్జున్ అట్లీ కలయికలో రూపొందుతున్న సినిమా ఒక భాగంగా వస్తుందా లేక రెండు భాగాలుగానా అనేది ఇంకో చర్చ. రెండు భాగాలుగా సినిమాని తీసుకు రావాలనేది అట్లీ నిర్ణయమని, అందుకే తొలి భాగాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారని ప్రచారం సాగుతోంది.



# ప్రతి డైరెక్టర్ అదే మాట.. నా మీద నాకే అసహ్యం వేసింది

అనతి కాలంలోనే తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ లలో తాప్సీ ఒకరు. 2010లో ‘ఝుమ్మందినాదం’ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఈ ఢిల్లీ బ్యూటీ, ఆరంభంలో గ్లామర్ పాత్రలు చేసినప్పటికీ, ఆ తర్వాత బాలీవుడ్ లో ‘పింక్’, ‘తప్పాడ్’, ‘బద్లా’ వంటి సినిమాలతో తనలోని నటిని ప్రపంచానికి చాటి చెప్పింది. ముక్కుసూటిగా మాట్లాడే నైజం, పాత్ర కోసం ఎంతటి సవాళ్లనైనా స్వీకరించే పట్టుదల ఆమెను పవర్‌ఫుల్ లేడీగా నిలబెట్టాయి. నటనలోనే కాకుండా నిర్మాతగానూ రాణిస్తోంది తాప్సీ. అయితే ఇండస్ట్రీ ఏదైనప్పటికి బాడీ షేమింగ్ అనేది కామన్. అలాగే తాప్సీ కూడా కెరీర్ మొదట్లో చాలా అవమానాలు ఏదురుకుందట.

తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తాప్సీ , సినీ ఇండస్ట్రీలో తాను ఎదుర్కొన్న బాడీ షేమింగ్ మరియు వివక్ష గురించి షాకింగ్ విషయాలు వెల్లడించారు. తనకున్న సహజమైన రింగుల జుట్టు వల్ల చాలా మంది దర్శకులు తనను గ్లామర్ పాత్రలకు పనికిరావని తిరస్కరించేవారని తాప్సీ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో చుట్టుపక్కల వారిని చూసి, నా జుట్టు ఎందుకు ఇలా ఉంది అని తనని తానే అసహ్యించుకునే స్థితికి చేరుకున్నానని ఆమె నిజాయితీగా చెప్పకొచ్చింది. దర్శకులు మాత్రమే కాదు, పెద్ద పెద్ద హెయిర్ బ్రాండ్లు కూడా తన రింగుల జుట్టుతో యాడ్స్ చేయడానికి నిరాకరించేవని, షూటింగ్ సమయంలో జుట్టును స్ట్రెయిట్ చేయాలని కండిషన్ పెట్టేవారని తాప్సీ తెలిపారు. గ్లామర్ అంటే కేవలం ఒకే రకమైన లుక్ అని నమ్మే ఈ ధోరణి తనను తీవ్ర నిరాశకు గురిచేసిందని ఆమె పేర్కొన్నారు. అయితే, కాలక్రమేణా తన సహజ రూపాన్ని తాను ప్రేమించడం మొదలుపెట్టానని, ఇప్పుడు అదే రింగుల జుట్టు తన ఐడెంటిటీ గా మారిందని ఆమె గర్వంగా చెప్పారు. ఇతర మహిళలు కూడా ఎవరో మెచ్చుకోవాలని కాకుండా, తమ సహజ సిద్ధమైన అందాన్ని ప్రేమించాలని తాప్సీ ఈ సందర్భంగా చెప్పకొచ్చింది.






Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: GATTIMI SATISH KUMAR, RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465